జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 5 సంచిక 288 | హైదరాబాద్, ఆగష్టు 08 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

## నెల్లూరు జిల్లా అన్ని నియోజకవర్గాలలో..

# పార్స్ ఇంచార్జిల నియామకం

నెల్లూరు (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు దూసుకెళు
న్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్ ) ఆదివారం టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గాల ప్రతినిధి లతో డాక్టర్ కె.శివభాగ్య రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు



అధ్యక్షతన జరిగిన సమావేశంలో , డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న సమావేశం లో శివ భాగ్యారావు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా లోని అన్ని నియోజక వర్గాలకు ఇంచార్జిలను



నియమించడం జరిగిందని ఉదయగిరి పార్లమెంట్ కు ఇంఛార్జిగా రేగలగడ్డ నంజీవయ్య ను నియమించినట్లు ఆయన తెలిపారు. గౌరవ అతిథులుగా సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు గుంజి



నరసింహారావు, ఏపీ పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు , ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్ , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని బహుజన రాజ్యాధికార సాధనలో తమ వంతు కృషి చేస్తామని , రానున్న కాలంలో బహుజనులదే రాజ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు

# వ్యవసాయరంగాన్ని ఆధునికీకరించాలి..

## నీతిఅయోగ్ సదస్సులో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి:వ్యవసాయంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఆవిర్భవించాలని ప్రధాని నరేంద్రమోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయాధారిత దేశమైన ఇండియా ఆ రంగంలో ప్రపంచ దేశాల్లో నెంబర్ వన్‌గా అవతరించాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో కీలక మార్పులు, సంస్కరణలు ప్రవేశ పెట్టే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రధాని సూచించారు. ప్రధానంగా ఆయిల్ విత్తనాలు, పల్సెస్‌లో ఇండియా స్వయంసమృద్ధి సాధించాలని ప్రధాని మోడీ కోరారు. అగ్రి కమ్యూనిటీల్లో ఇండియా స్వయం




సమృద్ధి సాధించడం, పంటమార్పిడి అంశాలపై ప్రధాని నరేంద్రమోడీ నీతిఆయోగ్ సదస్సులో చర్చించారు. నీతిఆయోగ్ అజెండాలో పొందుపరిచిన జాతీయ విద్యావిధానంతో పాటు పలు ఇతర అంశాలపై ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సదస్సులో చర్చించడం జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఆదివారం న్యూఢిలిలోని రాష్ట్రపతిభవన్ కల్చరల్ సెంటర్‌లో నీతి ఆయోగ్ 7వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 23 మంది ముఖ్యమంత్రులు, ముగ్గురు లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ సీఎం కేసీఆర్, బిహార్ సీఎం నితీశ్‌కుమార్‌లు గైర్హాజరయ్యారు. **(మిగతా 2లో..)**

# నీతి ఆయోగ్ బీజేపీకి వంతపాడడం సిగ్గుచేటు..

## ఆర్థికమంత్రి హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: నీతి ఆయోగ్ రాజకీయరంగును పులుముకుందని.. బీజేపీకి వంతపాడుతూ ప్రకటన విడుదల చేయడం సిగ్గుచేటని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేటీఆర్ శనివారం మీడియా సమావేశం నిర్వహిస్తూ నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించడంతో పాటు నీతి ఆయోగ్‌పై పలు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం విధితమే. అయితే, సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై నీతి ఆయోగ్ నోట్‌ను విడుదల చేసింది. ఈ క్రమంలో హరీశ్‌రావు ఆదివారం మీడియాతో మాట్లాడారు. నీతి ఆయోగ్‌పై ఘాటుగానే స్పందించారు.సీఎం కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పాల్సింది పోయి.. తప్పుడు ప్రకటన చేసిందంటూ ధ్వజమెత్తారు.



వాస్తవాలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించింది. పథకాల అమలుకోసం నీతిఆయోగ్ చెప్పినా కేంద్రం నిధులుమంజూరు చేయలేదని, ఇప్పుడేమో నిధులు ఇచ్చినా వాడుకోలేదని నీతిఆయోగ్ చెబుతోందని మండిపడ్డారు. రూ.24వేల కోట్లు ఇవ్వాలని అడిగితే పైసా విదల్చలేదని, ఇక ఆ వ్యవస్థకు ఏం విలువ ఉంది? అని ప్రశ్నించారు. రావాల్సిన నిధులు మంజూరు చేయాలని చాలా సార్లు వేడుకున్నామన్నారు. ఇందిరాగాంధీ, వాజ్‌పేయి, మన్మోహన్ ప్రభుత్వాలు ఆర్థిక సంఘం సిఫార్సులను కచ్చితంగా అమలు చేశాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రగతి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణపై ద్వేషం ఎందుకు..? అంటూ ప్రశ్నించారు. ఆర్థిక సంఘం సిఫారసులను మోదీ ప్రభుత్వం అమలు చేయలేదని, దీనిపై నీతి ఆయోగ్ ఎందుకు ప్రశ్నించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ ప్రకటన సత్యదూరమని.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అడిగిన ఏ ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. నీతిఆయోగ్ సిఫార్సులను కేంద్రం చెత్తబుట్టలో వేసిందని, కేంద్రం సెస్‌లను 10 నుంచి 20 శాతానికి పెంచుకుని.. రాష్ట్రాలకు నిధులు తగ్గించారని ఆరోపించారు. సెస్‌ల ద్వారా కేంద్రం 15.47 లక్షల **(మిగతా 2లో..)**

# చేనేత రంగాన్ని కుదేలు చేస్తున్న కేంద్రం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:జాతీయ చేనేత దినోత్సవం (ఆగష్టు 7) సందర్భంగా సీఎం కేసీఆర్ చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో పథకాలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నదని సీఎం తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగష్టు 7,2022 నుండి "నేతన్న బీమా" పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని సీఎం అన్నారు. నేతన్నల కోసం ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టడం దేశంలో తొలిసారని తెలిపారు. దాదాపు 80 వేల మంది నేత కార్మికుల కుటుంబాలు ఈ బీమా ద్వారా లబ్ది పొందటం సంతోషకరమైన విషయమని సీఎం అన్నారు.దురదృష్టవశాత్తు ఎవరైనా నేత కార్మికుడు చనిపోతే వారి కుటుంబానికి రూ.5 లక్షలు అందించే ఈ పథకం చేనేత, మరమగ్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని సీఎం పేర్కొన్నారు. **(మిగతా 2లో..)**

## నా దేశాభివృద్ధి, సంక్షేమమే..

# నేను నమ్మే మతం: కేటీఆర్



హైదరాబాద్ : దేశాన్ని స్వాతంత్ర్యం వచ్చి 75 సంత్సరాలు అవుతున్నా.. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా లేదు.. కానీ, మనం ఎవరి దేవుడు గొప్ప అనే అంశంపైనే దృష్టి పెడుతున్నాం. అది మానేసి ఇప్పటికైనా దేశాన్ని అత్యుత్తమంగా నిలిపే అంశాలపై దృష్టి సారిద్దామని రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ట్విట్టర్‌లో ఓ నెటిజన్ నుపూర్‌శర్మను వెనకవేసుకొచ్చే పనిలోభాగంగా మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నిస్తూ మీకు ఇస్లామోఫోబిక్ (ముస్లింలు అంటే భయం) ఎక్కువ అంటూ ట్వీట్ చేశారు.

## కమలం గూటికి చేరిన దాసోజు శ్రవణ్




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతూనే ఉంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలోకి చేరుతున్నట్లు ప్రకటించగా అదే దారిలో దాసోజు శ్రవణ్ కూడా బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన రెండు రోజుల వ్యవధిలోనే దాసోజ్ శ్రవణ్ బీజేపీ గూటికి చేరుకున్నారు. ఢిల్లీలో ఆదివారం ఆయన బీజేపీలో చేరారు. తెలంగాణ వ్యవహారాల బీజేపీ ఇన్ చార్జ్ తరుణ్ చుగ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, మాజీ ఎంపీ వివేక్ పలువురు సీనియర్ బీజేపీ నేతల సమక్షంలో కాషాయ కండువా స్వీకరించారు. మంత్రి కిషన్ రెడ్డి, తరుణ్ చుగ్ పార్టీ సభ్యత్వ కార్డును శ్రవణ్ కు అందించారు.

# 'ఎస్ఎస్ఎల్వీ-డీ1 ప్రయోగం విఫలం'..

## ఇస్రో అధికారిక ప్రకటన

సూళ్లూరుపేట(తిరుపతి)ప్రజాపాలన ప్రతినిధి: ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఎస్ఎస్ఎల్వీ డీ1 ప్రయోగం విఫలమైందని అధికారికంగా ప్రకటించింది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో. ఆ రాకెట్ మోసుకెళ్లిన రెండు ఉపగ్రహాలు ఇకపై పనికిరావని ఈ మేరకు ట్విట్టర్ ద్వారా తెలిపింది. మూడు దశలను విజయవంతంగా దాటిన రాకెట్.. టర్మినల్ దశలో అదుపు తప్పింది. రెండు ఉపగ్రహాలను 356 76 కిలోమీటర్ల దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. అయితే.. ఎస్ఎస్ఎల్వీ-డీ1 రాకెట్ వాటిని 356 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టింది.అందువల్ల ఈ ఉపగ్రహాలు పనికి రావని ఇస్రో వెల్లడించింది. సెన్సార్ విఫలమవటం వల్లే ఈ సమస్య తలెత్తిందని పేర్కొంది. టర్మినల్ దశలో తలెత్తిన సాంకేతిక సమస్యపై ఇస్రో ఏర్పాటు చేసిన కమిటీ విశ్లేషిస్తోందని, ఈ కమిటీ ఇచ్చే



నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా త్వరలోనే ఎస్ఎస్ఎల్వీ-డీ2 ప్రయోగాన్ని చేపడతామని పేర్కొంది. ఇస్రో కొత్తగా అభివృద్ధి చేసిన చిన్న ఉపగ్రహ వాహకనౌక ఎస్ఎస్ఎల్వీ డీ1ను **(మిగతా 2లో..)**

Our Voice

అంబేడ్కర్ TV (మాస్టర్ కీ టీవీ)

Our Right

(A UNIT OF JAI B BHOOMI NEWS CHANNEL LTD)
CIN NO: U7999TG2018PLC128263
GSTN:36AAECJ3935G1ZK, PAN : AAECJ3935G
https://youtube.com/c/MasterkeyTvNews
ambedkartvchannel2018@gmail.com

డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయ మిషన్ లో భాగస్వాములు అవ్వండి

మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానమైనటువంటి పే బ్యాక్ టూ సొసైటి, అను ఆశయంతో 2001 లో స్నేహ క్లబ్ గా ప్రారంభమై 15 సంస్థలను ఒకదాని తరువాత ఒకటి బ్యాంకింగ్, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు సంస్థలను స్నేహ గ్రూప్ గా నిర్మించి ఇప్పుడు బహుజనుల కొరకు మాస్టర్ కీ TV ఛానెల్(అంబేద్కర్ టీవీ) ను స్నేహ గ్రూప్ లో భాగంగా నిర్మించ తలపెట్టాము. గత 21 సంవత్సరాలనుండి నమ్మకానికి మారుపేరుగా నిలిచి బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నది స్నేహ గ్రూప్.

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు" - డా. బి. ఆర్. అంబేడ్కర్

భారత దేశంలో ఈ మాస్టర్ కీ టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ) ప్రత్యేక ఛానల్ ఎందుకంటే ?
1) బహుజనుల ఉద్యోగుల, సామజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న సమస్యల మీద ఫోకస్ చేయటానికి.
2) TV స్క్రీన్ మీద బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ ఫొటోలతో 24/7 కనిపిస్తూ, స్ఫూర్తిని నింపటానికి.
3) మండలాలు/నియోజకవర్గము వారీగా బహుజన నాయకులకు అంబేడ్కర్ టీవీ ఛానల్ యాజమాన్యులుగా చేయటానికి.
4) 100% బహుజనవాదముతో నడుస్తున్న ఛానల్.
5) ఈ దేశాభివృద్ధి కోరుకొనే ఎస్సి ఎస్టీ బీసీ, మైనారిటీ మరియు అభ్యుదయవాదుల వార్తలను ప్రసారం చేస్తున్న నెంబర్ -1 ఛానెల్.
6) ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పూలే, అంబేడ్కర్ల స్వేచ్ఛా వార్త విప్లవం.
7) 2025-26 తర్వాత మరాఠి, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర బాషలలో అంబేడ్కర్ టీవీ ఛానెల్ ను తీసుకు రావడానికి.
8) డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు కోరుకున్న మాస్టర్ కీ ని సాధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లాంటి సంస్థల యొక్క వార్తలకు ప్రాధాన్యం కల్పించటానికి.

మన మాస్టర్ కీ టీవీ కేబుల్ ఛానల్ ని , శాటిలైట్ టీవీ లైసెన్స్ పొందేందుకు ప్రణాళిక రచిస్తూ, వాటికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరిని TV ఛానల్ లో బాగస్వామ్యులుగా చేయటానికి నిర్ణయించడం జరిగింది. ప్రతి ఒక్క వాటా/సభ్యత్వం ఒక్కింటికి రు. 1000 చొప్పున కనీసము 10కి (10,000 రూపాయలు)తక్కువ కాకుండా, ఎన్ని వాటాలు/ సభ్యత్వాలు కావాలంటే అన్ని వాటాలు/ సభ్యత్వాలు ఇవ్వటానికి నిర్ణయించడం జరిగింది. మీకిచ్చిన వాటాలను అమ్మదలుచుకుంటే 2025 -26 సం. తరువాత, మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకొనవచ్చును.
ఈ మిషన్ను విజయవంతం చేయడానికి మీ ఉద్యోగ సంఘాలను, ఉద్యోగులను, సామాజిక మరియు రాజకీయ వేత్తలను, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులను ఆహ్వానిస్తున్నాం. డి మాట్ అకౌంట్ ఓపెన్ చేసే బాధ్యతను కంపెనీ తీసుకుంటుంది.

మన సంస్థలను మనమే నిర్మించుకోవాలనిడా. బి. ఆర్. అంబేడ్కర్ మాటలను నిజం చేసే క్రమంలోప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనవి.

Dr.K. శివ భాగ్య రావు, IRS-vrs Chairman | డా. గూడూరు సీతా మహాలక్ష్మి AP State Incharge (PARS) | డా. జె.బి.రాజు, IIS-vrs Managing Director

హైదరాబాద్ : CH.విజయ్ - 7660027682
వైజాగ్ : అల్లాడి పున్నారావు- 9581616209
విజయవాడ-1 : నమ్మి అప్పారావు -9440137451
విజయవాడ-2: అంబేద్కర్-9652364840
-:బ్రాంచ్ ఆఫీస్‌లు:-
పొన్నూరు : P. ప్రకాశం - 8639287100
బాపట్ల : K. వరప్రసాద్ - 9440320562
కర్లపాలెం : K.రాజేశ్వర రావు -7732078794
చెరుకుపల్లి : Ch.డేవిడ్ - 8374268989

CORPORATE OFFICE: 6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
E-mail : ambedkartvchannel2018@gmail.com | website :www.ambedkartv.org | Tel : 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel

# వ్యవసాయరంగాన్ని ఆధునికీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ స దస్సులో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఇండియా కొవిడ్9ను ఎదుర్కొనడంలో రాష్ట్ర ప్రభుత్వాల కృసి ఉందని ప్రశంసించారు. సమాఖ్య స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పని చేయడం వలన ఇండియా కొవిడ్ 19 పాండమిక్‌ను ధీటుగా ఎదుర్కొందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 7వ నీతి ఆయోగ్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూ, కొవిడ్ సమయంలో ప్రతి రాష్ట్రం కీలకమైన రోల్ పోషించిందని అన్నారు. కొవిడ్‌కు వ్యతిరేకంగా ఇండియా చేస్తున్న పోరాటాన్ని బలోపేతం చేయడానికి ప్రతి రాష్ట్రమూ కీలకమైన పాత్ర పోషించిందని, అందువల్లనే ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశాలు గ్లోబల్ లీడర్ కాగలవని చాటి చెప్పిందని ఆయన అన్నారు. కొవిడ్ కారణంగా రెండేళ్లుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే కేంద్రప్రభుత్వం నీతిఆయోగ్ సమావేశాలు నిర్వహించింది. 2021లో సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే ప్రధాని నరేంద్రమోడీ నీతిఆయోగ్ సమావేశం నిర్వహించారు. దీంతో, కరోనా తర్వాత జరిగిన మొదటి ప్రత్యక్ష నీతిఆయోగ్ సమావేశం ఇదే. ఈ సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోడీ రాష్ట్ర ప్రభుత్వాలను ఆకాశానికి ఎత్తేశారు. కొవిడ్ 19 సంక్షోభ సమయంలో ఇండియా ప్రపంచానికి బలమైన సంకేతాన్ని పంపిందని ప్రధాని అన్నారు. స్వల్ప వనరులు, ఉన్నప్పటికీ పరస్పర సహకారంతో ఇబ్బందుల నుంచి గట్టెక్క వచ్చని, సవాళ్లను ఎదుర్కోవచ్చని ఇండియా ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆ ఘనత రాష్ట్ర ప్రభుత్వాలకే దక్కుతుందని ఆయన ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కింది స్థాయి వరకు సరఫరా చేసిందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారానికి నీతిఆయోగ్ ఒక దారి చూపుతోందని ప్రధానమంత్రి కఈ సందర్భంగా స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీ, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌లతో కలిసి పాల్గొన్నారు. చత్తీస్‌గఢ్ సీఎం భూపేష్‌బాగ్హెల్ కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు. రూరల్ ఏరియాల్లో ఎంజీఎన్‌ఆర్‌ఇజీఏను అమలు చేయాలని, 20 వేల జనాభా కంటే తక్కువ ఉన్న నగరాల్లో కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీఎస్టీ పరిహారంపై కూడా ఆయన ఈ సదస్సులో ప్రస్తావించారు.

## చేనేత రంగాన్ని కుదేలు చేస్తున్న కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

ఇది ప్రజా సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుంటే, సహకరించాల్సిన కేంద్రం మాత్రం పన్ను పెంపులతో చేనేత, పవర్ లూం రంగాన్ని కుదేలు చేస్తున్నదని సీఎం విమర్శించారు. ఎన్ని కష్టాలనైనా తట్టుకుని తెలంగాణ ప్రభుత్వం చేనేత రంగానికి, ఆ రంగంపై ఆధారపడ్డ పద్మశాలీ తదితర కుటుంబాలకు అన్ని వేళలా బాసటగా నిలుస్తుందని సీఎం కేసిఆర్ పునరుద్ఘాటించారు.

## నీతి ఆయోగ్ బీజేపీకి వంతపాడడం సిగ్గుచేటు..

(మొదటిపేజీ తరువాయి)

కోట్లు సమకూర్చుకుందని.. అందులో రాష్ట్రాల వాటా 8.60 లక్షల కోట్లు రావాలన్నారు. ఫైనాన్స్ కమిషన్ నిధులు రాష్ట్రాలకు 29.6 శాతమే ఇస్తోందని దుయ్యాబట్టారు. నీతిఆయోగ్ అంకెల గారడి చేస్తోందని హరీశ్‌రావు మండిపడ్డారు. 2015-16లో సీఎస్ఎస్ ద్వారా రూ. 6వేల కోట్లు వచ్చాయని, 2016-17రూ. 6,695 కోట్లు వచ్చాయని వివరించారు.

## పసిడి సాధించిన తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్



బర్మింగ్‌హామ్: కామన్వెల్ గేమ్స్‌లో పదో రోజు భారత క్రీడాకారులు కనక వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికే బాక్సర్లు అమిత్ పంఘల్ , నీతు గంఘాస్ పురుషుల ఫ్లైవెయిట్, మహిళల మినిమమ్ వెయిట్ కేటగిరీలో బంగారు పతకాలు సాధించారు. పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారత్‌కు ఒక స్వర్ణం, రజతం రాగా, 10 కిలోమీటర్ల రేస్ వాక్‌లో కాంస్య పతకం లభించింది. పురుషుల ట్రిపుల్ జంప్‌లో ఎల్డోస్ పాల్ (17.03 మీటర్ల జంప్) పసిడి పతకం సాధించగా, అబ్దుల్లా అబూబాకర్ (17.02 మీటర్లు) రజతం చేజిక్కించుకున్నాడు. 10 కిలోమీటర్ల రేస్ వాక్‌లో సందీప్ కుమార్ కాంస్య పతకం సాధించాడు.తాజాగా, తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ బాక్సింగ్‌లో స్వర్ణ పతకం సాధించి భారత స్వర్ణాల సంఖ్యను 17కు పెంచింది. మహిళల 50 కేజీల ఫ్లైవెయిట్ ఫైనల్స్‌లో ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన కార్లీ మెక్‌నాల్‌ను చిత్తు చేసి కామన్వెల్త్ గేమ్స్‌లో తొలి స్వర్ణ పతకాన్ని అందుకుంది. నిఖత్‌కు ఇది హ్యాట్రిక్ గోల్డ్ మెడల్ కావడం విశేషం. 26 ఏళ్ల నిఖత్ ఈ సీజన్‌లో ఇప్పటికే 2వ స్ట్రాండ్జా మెమోరియల్ బాక్సింగ్ టోర్నమెంట్, ప్రపంచ ఛాంపియన్‌షిప్ స్వర్ణ పతకాలను తన ఖాతాలో వేసుకుంది. తాజాగా కామన్వెల్త్‌లో మూడో పసిడిని పట్టేసింది. నిఖత్ అందించిన తాజా స్వర్ణంతో కలుపుకుని భారత పతకాల సంఖ్య 48కి పెరిగింది. ఇందులో 17 స్వర్ణాలు, 12 రజతాలు, 19 కాంస్యాలు ఉన్నాయి. 162 పతకాలతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, భారత్ నాలుగో స్థానంలో ఉంది.

## 'ఎస్ఎస్ఎల్వీ-డీ1 ప్రయోగం విఫలం'..

(మొదటిపేజీ తరువాయి)

తిరుపతి జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి ఆదివారం ఉదయం 9.18 గంటలకు ప్రయోగించారు. ఈ రాకెట్ ఈవోఎస్-02, ఆజాదీశాట్ ఉపగ్రహాలను మోసుకెళ్లింది. ఈవోఎస్-02 ఉపగ్రహం బరువు 140 కిలోలు. ఇది భూమిని పరిశీలిస్తుంది. ఆజాదీశాట్ బరువు 8 కిలోలు. 75 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 750 మంది విద్యార్థులు దీన్ని రూపొందించారు. ఈ ప్రయోగంలో మూడు దశలు అనుకున్నట్లుగానే పూర్తయినట్లు ఇస్రో మొదట వెల్లడించింది. టెర్మినల్ దశకు సంబంధించిన సమాచారం రావడంలో కొంత జాప్యం జరిగినట్లు తెలిపింది.

### నా దేశాభివృద్ధి, సంక్షేమమే..

# నేను నమ్మే మతం: కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం ట్విట్టర్ వేదికగా మంత్రి కేటీఆర్ నిర్వహించిన ఆస్క్ కేటీఆర్‌లో 'నుపుర్ శర్మ ప్రసంగాన్ని అడ్డం పెట్టుకొని జరిగిన భారతదేశ వ్యతిరేక నిరసనలపై మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు. నిరక్షరాస్యులైన కొందరు మైనారిటీలు మన జాతీయజెండాపై అశోక్‌చక్ర స్థానంలో ఉర్దూ రాయడాన్ని దేశం మొత్తం చూసింది. మీరు వారిని ఎందుకు అరెస్టు చేయలేదు. ఓటు బ్యాంక్ కోసమా..?' అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'నుపూర్ శర్మ చేసిన పని గొప్ప భారత దేశానికి అవమానం కలిగించింది. ప్రపంచానికి మనల్ని చెడ్డగా చూపింది. ఆమెలాంటి పెద్దవాళ్లకు మద్దతివ్వడం అంటే మరింత సిగ్గుచేటు' అని సమాధానం ఇచ్చారు. దీనిపై ఆదివారం స్వరాజ్య కన్సల్టింగ్ ఎడిటర్ అండ్ కాలమిస్ట్ ఆనంద్‌రంగనాథన్ నుపూర్‌శర్మ ఇస్లామిక్ గ్రంథాల నుంచి కోట్ చేస్తూ చెప్పిన మాటలు ఈ గొప్ప దేశానికి అవమానం కలిగించిందని అనుకోడానికి కారణం మీకు ఇస్లామోఫోబిక్ ఎక్కుగా ఉన్నందుకే కేటీఆర్'అని ట్వీట్ చేశారు. దీనిపై ఘాటుగా స్పందించిన మంత్రి కేటీఆర్ 'ఆనంద్ జీ.. నా దేశ అభివృద్ధి, సంక్షేమం నేను నమ్మే మతం. నేను డెవలప్‌మెంట్ నేషనలిస్ట్‌ను. నుపూర్ చేసిన వ్యాఖ్యలపై ఇతర దేశాలకు ఎందుకు క్షమాపణలు చెబుతున్నారో యూనియన్ గవర్నమెంట్‌ను నడిపిస్తున్న వారిని అడగండి. మీరు అన్నట్లు నుపూర్ చేసింది సరైనదైతే ఆమెను పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారు..? అని ప్రశ్నించారు. బై ది వే నా పేరు రామ్.. ఒక నెల క్రితం భారత రాష్ట్రపతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం అందించిన దేశంలో మనం జీవిస్తున్నామనే విషయాన్ని మీకు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నా. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా ఇప్పటికీ సురక్షితమైన తాగునీరు, కరెంటు ఇవ్వలేకపోతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లోనూ 'ఎవరి దేవుడు గొప్పవాడు..?' అనే అంశంపైనే మన దృష్టి ఉంది. ప్రపంచంలో అత్యంత వైవిధ్యమైన భారతదేశంలో అనేక దేవుళ్లు, లక్షలాది ప్రార్థనా స్థలాలు ఉన్నాయి. కాకపోతే ఇప్పటికీ మనకు తగినన్ని విద్యా సంస్థలు , ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు లేవు. ఇప్పటికైనా దేశాన్ని అత్యుత్తమంగా నడిపించే అంశాలపై దృష్టి సారిద్దాం' అంటూ మంత్రి కేటీఆర్ చురకలు అంటించారు.



**గోల్‌పోస్ట్ షిఫ్టింగ్ మోదీకి సరిపోతుంది..**

కాసేపటికి కేటీఆర్ ట్వీట్‌పై ఆనంద్ స్పందిస్తూ.. ఇది నేను అహంకారంతో మాట్లాడం లేదు. మీ మంచికోసమే చెబుతున్నా. ఎందుకంటే చివరకు మీరు రాహుల్‌గాంధీలా మారిపోతారేమోనని. వాస్తవాలు చెప్పకుండా గోల్‌పోస్టు షిఫ్టింగ్ (అసలు విషయాన్ని లేదా చర్చను పక్కదారి పట్టించడం) చేయొద్దు. రాజవంశాల నుంచి వచ్చిన వారి ఇలాగే ఉంటారనే నా భయం నిజమైంది. అని ట్వీట్ చేశారు. దీనిపై మంత్రి కేటీఆర్ 'ఆనంద్.. దుష్ట మూర?త్వం కంటే రాజవంశం ఏ రోజుకైనా మంచిదే. అలాగే మీ పే మాస్టర్ జుమ్లాకింగ్ (ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి) గోల్‌పోస్ట్ షిఫ్టింగ్ అనేది బాగా సరిపోతుంది. దయచేసి 2022లోపు పెట్టుకున్న లక్ష్యాలను మార్చుకోవొద్దని మీ గురువు మోదీ జీకి చెప్పండి. మీకు కావాలంటే నేను బీజేపీకి చెందిన అన్ని రాజవంశాల జాబితాను పంపిస్తాను' అని రిప్లయ్ ఇచ్చారు. దీనిపై ఆనంద్.. ఇక ఇక్కడితో ఆపాలని నా సలహా.. మీరు మూర?త్వాన్ని ఈ స్థాయికి తీసుకెళ్తున్నారు. రాహుల్‌గాంధీ కూడా ఈ విషయంలో మీతో పోల్చుకోడానికి సిగ్గుపడతారు. ఒకవేళ డేవిడ్ ధావన్ (ప్రముఖ దర్శకుడు) 'ఇంటర్నేషనల్ ఎంబరాస్‌మెంట్-నెంబర్1 సినిమా చేస్తే.. హీరో ఎవరు అవుతారో నాకు తెలుసు. ఇక బై..' అని చెప్పారు.

దీనికి మంత్రి కేటీఆర్ డేవిడ్ ధావన్ 'ఇంటర్నేషనల్ ఎంబరాస్‌మెంట్-నెంబర్1'పై నిసిమా చేస్తే.. హీరో అయ్యే ప్రత్యేకత ఒకరికే ఉంది. డోనాల్డ్ ట్రంప్ తరఫున ప్రచారం చేసి తననుతాను జోకర్ చేసుకున్న ఆ వ్యక్తి.. బిర్యానీ కోసం పిలవకుండానే పాకిస్థాన్ వెళ్లిన వాడు.. తన ఫ్రెండ్ కోసం ప్రాజెక్ట్ అంగీకరించాలని శ్రీలంక ప్రభుత్వాన్ని బలవంతం చేసిన ఆయనే ఇందులో హీరో' అంటూ మరో ట్వీట్ చేశారు.


**PADMAVATHI CO-OPERATIVE URBAN BANK LIMITED (T.A. 1454)**

H.No.4-3-188 & 189, First Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500 003,
Ph: 040-2789 6789, 2781 0234; E-mail:care@padmavathibank.com

**EXTENSION COUNTER:**
St. Domnics High School, Saleemnagar, Malakpet, Hyderabad- 500 036, Ph:040-2455 1407

**BALANCE SHEET AS AT MARCH 31, 2022**

(Amount in Rs)

| CAPITAL AND LIABILITIES | Schedule | Current Year 31.03.2022 | Previous Year 31.03.2021 |
|---|---|---|---|
| (1) Capital | 1 | 14,501,850 | 14,623,350 |
| (2) Reserve Fund & Other Reserves | 2 | 43,231,585 | 41,232,046 |
| (3) Principal/ Subsidiary State Partnership Fund Account | | - | - |
| (4) Deposits & Other Accounts | 3 | 535,301,177 | 460,267,870 |
| (5) Borrowings | 4 | - | - |
| (6) Bills for Collection Being Bills Receivable as per Contra | | - | - |
| (7) Securities Receivable as per Contra | | - | - |
| i. Repo | | | |
| ii. Reverse Repo | | | |
| (8) Branch Adjustments | | - | - |
| (9) Overdue Interest Reserve on Loans & Advances (As per Contra) | | 1,582,472 | - |
| (10) Interest Payable | | - | - |
| (11) Other Liabilities | 5 | 4,977,847 | 4,633,558 |
| (12) Provisions | | 8,665,557 | 7,281,629 |
| (13) Profit & Loss | 6 | 3,386,963 | 3,590,571 |
| Total | | 611,647,451 | 531,629,024 |
| Contra Off Balance Sheet Items : | 13 | 3,479,928 | 3,824,731 |
| As per our report of even date | | | |

(Amount in Rs)

| PROPERTY AND ASSETS | Schedule | Current Year | Previous Year |
|---|---|---|---|
| (1) Cash | 7 | 4,999,607 | 2,851,117 |
| (2) Balances with other Banks | 8 | 112,651,201 | 115,005,335 |
| (3) Money at Call and Short Notice | | - | - |
| (4) Investments | 9 | 101,943,350 | 105,890,850 |
| (5) Investments out of Principal/ Subsidiary State Partnership Fund Account | | - | - |
| (6) Advances | 10 | 378,448,519 | 294,135,275 |
| (7) Interest Receivable | | | |
| i. On Investments | | 4,406,239 | 6,199,937 |
| ii. On Loans & Advances PA | | - | - |
| iii. On Loans & Advances (As per Contra) | | 1,582,472 | - |
| (8) Bills Receivable Being Bills for Collection as per Contra | | - | - |
| (9) Securities Receivable as per Contra | | - | - |
| i. Repo | | - | - |
| ii. Reverse Repo | | - | - |
| (10) Branch Adjustments | | - | - |
| (11) Fixed Assets | 11 | 3,655,007 | 4,315,544 |
| (12) Other Assets | 12 | 3,961,056 | 3,230,966 |
| (13) Non-Banking Assets Acquired in Satisfaction of Claims | | | |
| (14) Computer Software | | | |
| Total | | 611,647,451 | 531,629,024 |
| As per our report of even date | | | |

Sd/- C. Venkateshwar Rao, Chairman | Sd/- K.Mohan Kumar, Vice Chairman | Sd/- CA K.V.R.Anjaneyulu, Director | Sd/- V.Suryanarayana, C.E.O

For CHANNA & ASSOCIATES
Chartered Accountants
Firm Registration No. 010881S

Sd/-
CH.R.S.SRINIVAS KUMAR PARTNER : MEMBERSHIP NO 20180S

**SECUNDERABAD. DT: 10th JULY 2022**

**PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR ENDED MARCH 31, 2022**

(Amount in Rs)

| EXPENDITURE | Current Year 31.03.2022 | Previous Year 31.03.2021 |
|---|---|---|
| 1) Interest on Deposits, Borrowings, etc. | 30,972,943 | 28,785,833 |
| 2) Salaries and Allowances, Provident Fund | 6,727,219 | 6,974,752 |
| 3) Directors' and local committee members' fees and | 2,066,000 | 1,580,000 |
| 4) Rent, Taxes, Insurance, Lighting, etc. | 1,052,113 | 1,048,062 |
| 5) Law Charges | - | - |
| 6) Postage, Telegram and Telephone charges | 89,781 | 70,331 |
| 7) Auditor's fees | 70,800 | 70,800 |
| 8) Depreciation on and repair to property | 1,098,832 | 1,386,574 |
| 9) Stationery, printing and advertisement, etc. | 66,843 | 88,102 |
| 10) Loss from sale of or dealing with non-banking assets | - | |
| 11) Other Expenditure: | | |
| i) Repairs and Maintenance of assets | 61,277 | 240,882 |
| ii) Banker's Indemnity Insurance | - | |
| iii) Premium paid to DICGC | 608,803 | 573,350 |
| vi) Leased Line Expenditure | - | - |
| vii) Travelling and Conveyance | 145,639 | 382,972 |
| viii) Security Service Charges | - | - |
| x) Professional Fees | 19,160 | 15,180 |
| xi) Bank Charges | 5,460 | 4,877 |
| xii) Digital Banking Expenses | - | - |
| xiii) Vehicle Expenses | 33,504 | 25,382 |
| xiv) Housekeeping Charges | 60,000 | 60,000 |
| xv) Sundries | 1,228,089 | 881,778 |
| 12) Provisions : | | |
| ii) Bad And Doubtful Debts Reserve | 553,928 | 462,686 |
| iv) Contingent Provision Against Standard Assets | 210,000 | 105,000 |
| v) Provision Against NPA Accounts | 620,000 | - |
| vi) Provision towards a/c under Covid Relief | - | - |
| 13) Income-Tax Expenses : | | |
| i) Current Tax | 1,556,005 | 1,408,220 |
| ii) Deferred Tax | -65,456 | -132,525 |
| 14) Net Profit carried to Balance Sheet | 3,386,963 | 3,590,571 |

(Amount in Rs)

| INCOME | Current Year | Previous Year |
|---|---|---|
| 1) Interest & Discount | 48,311,016 | 45,418,948 |
| 2) Commission | 88,194 | 9,733 |
| 3) Exchange and Brokerage | - | - |
| 4) Profit on Sale of Securities (Net) | 52,500 | 563,775 |
| 5) Other Receipts | | |
| i) Processing Fees | 1,543,373 | 872,919 |
| ii) Service Charges | 319,444 | 474,989 |
| iii) Profit on Sale of Assets (Net) | - | 11,999 |
| v) Miscellaneous Income | 305,877 | 270,464 |
| vi) Dividend | - | - |
| 6) Excess Provision of earlier years written back | - | - |
| 7) Bad Debts earlier written off, now recovered | - | - |
| 8) Excess Provision for Restructured Assets reversed | - | - |
| 9) Provision towards a/c under Covid Framework reversed | - | - |
| **Total** | **50,567,902** | **47,622,827** |

Sd/- C. Venkateshwar Rao, Chairman | Sd/- K.Mohan Kumar, Vice Chairman | Sd/- CA K.V.R.Anjaneyulu, Director | Sd/- V.Suryanarayana, C.E.O

# మా సేవలు కావాలి కానీ.. సమస్యలు పట్టించుకోరా..?

## ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

## జిల్లా వ్యాప్తంగా తహసీల్దారు కార్యాలయాల ఎదుట వీఆర్ఏల ధర్నా



మంచిర్యాల బ్యూరో, జులై07, ప్రజాపాలన:రెవెన్యూ సంఘాలు ఒక్కొక్కటి ఆందోళన బాట పడుతున్నాయి. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలపై సమ్మెకు సిద్ధమవుతున్నాయి. ఉద్యోగ క్రమబద్ధీకరణ, పేస్కేలు వర్తింపు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా తహసీల్దారు కార్యాలయాల ఎదుట సమ్మెను కొనసాగిస్తున్నారు. గత నెల 21న సైతం ఈ ఉద్యోగులు హైదరాబాద్‌లోని భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. అలానే జులై 9 నుంచి సమ్మెకు వెళుతున్నట్లు వీఆర్ఏ ఐకాస ప్రకటించింది ఐతే ప్రభుత్వం పెద్దగా స్పందించక పోవడంతో నిరసనలకు దిగక తప్పలేదని విఆర్ఎ లు పేర్కొన్నారు. విఆర్ఎ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుమంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 535 మంది గ్రామ రెవెన్యూ సహాయకులు గత కొద్ది రోజులుగ నిరావధిక సమ్మెను కొనసాగిస్తున్నారు.

**హామీల అమలు కోనవే ఆందోళన**

రాష్ట్రంలో 22 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు ఉన్నారు.అదేవిధంగా కొత్త రెవెన్యూ చట్టం ఆమోదం సందర్భంగా వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తామని, పేస్కేలు వర్తింపజేస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా ఇచ్చారు. వీఆర్ఏల కుటుంబ సభ్యుల్లో అర్హులుంటే ఉద్యోగాల్లోకి తీసుకుంటామని ప్రకటించారు. ఈ హామీలు అమలుకాకపోవడంతో వీఆర్ఏలు దశలవారీగా ఆందోళన ప్రారంభించారు. కలెక్టర్‌కు అన్ని రకాల సహాయ సహకారాలు అందించే వ్యవస్థల్లో రెవెన్యూ యంత్రాంగమే కీలకం. వీఆర్ఏల ద్వారానే గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రచారం, భూముల పరిరక్షణ, కబ్జాల సమాచారం.. షాదీముబారక్, కల్యాణలక్ష్మి, రెండు పడక గదుల గృహాల లబ్ధిదారుల్లో అర్హుల ఎంపిక వంటి విచారణలు కొనసాగుతున్నాయి. కలెక్టర్లు తహసీల్దారుపై ఆధారపడి ప్రతి ప్రభుత్వ పథకం అమలును, ప్రగతిని పర్యవేక్షిస్తుంటారు. వీఆర్ఏలు సమ్మెకు దిగడం వలన రెవెన్యూశాఖ లోనే కాకుండా ప్రజలు సైతం పలు ఇబ్బందులు పడుతున్నారు.

**గ్రామీణ పేదలే గ్రామ రెవెన్యూ సహాయకులు**

సమాజంలో గ్రామ రెవెన్యూ సహాయకుల పాత్ర గత 100 సంవత్సరాల పైగా ఉంది. ఇది గ్రామలలో వారసత్వం గా కూడా సంక్రమించిన సందర్భాలు ఉన్నాయి. గ్రామాల్లో సుంకరి, నీరటి ఉద్యోగులుగా మాలలు, మాదిగలు, ముస్లింలు అధిక సంఖ్యలో సేవలను అందిస్తూ వస్తున్నారు. సుంకరి అంటే భూమి శిస్తును వసులు చేయువారని , నీరటి అంటే చెరువులో కుంటలపై పంటలకు తగిన సమయంలో నీరును అందించువారగా, ఇట్టి సేవలను తరతరాలుగా అందిస్తున్న వీరికి నిజాం కాలం నుంచే గౌరవ వేతనం ఇస్తూ వచ్చారు. 2001లో సుంకరి, నీరటి, పట్వారీ వ్యవస్థను రద్దుచేసి పంచాయతీ రాజ్ శాఖలో విలీనం చేసిన తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి మూడు నెలల తర్వాత సుంకరిలను, నీరటి లను రెవెన్యూ శాఖకు అనుబంధంగానే కొనసాగించాలని నిర్ణయించి గ్రామ సేవకులుగా కొనసాగిస్తూ వచ్చారు. గ్రామ సేవకులుగా ఉన్న వీరిని 2014లో గ్రామ రెవెన్యూ సహాయకులు పేరు మార్పు చేసి వీరి సేవలను విస్తృత పరిచిన ప్రభుత్వం వీరికి పే స్కేల్ ఇవ్వడం మరిచింది. 2017 లో గ్రామ రెవెన్యూ సహాయకుల కు గౌరవ వేతనంగా రూపాయలు 10500/- నిర్ణయించారు, నూతన రెవెన్యూ చట్టం 2020 తీసుకొని వచ్చినప్పుడు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి గ్రామ రెవెన్యూ అధికారి వ్యవస్థను రద్దుచేస్తూ వీఆర్ఏలకు ఫే స్కేల్ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా డైరెక్టర్ రిక్రూట్మెంట్ పద్ధతిలో 2012, 2014 లలో తెలంగాణలో 3000 మంది గ్రామ రెవెన్యూ సహాయకులను నియమించారు.

### కేసీఆర్ పే స్కేల్ ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు



ముఖ్యమంత్రి కేసీఆర్ పేస్కేల్ ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయలేదని మంచిర్యాల జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల జేఏసీ చైర్మన్ సాగె ఓంకార్ అన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి మంత్రులను, అధికారులను కలిసి పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని , అయిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో సమ్మె బాట పట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

### 16తర్వాత సమ్మెను ఉధృతం చేస్తాం:సాగే జనార్ధన్



విఆర్ఎ ల సమస్య లపై ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని , ఆగస్టు 15 వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకుంటే ఆగస్టు 16వ నుంచి సమ్మెను ఉధృతం చేస్తాం మని మంచిర్యాల జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల జేఏసీ కో - కన్వీనర్, మంచిర్యాల మండలం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు సాగే జనార్ధన్ అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపువేరకు జూలై 20, 21,22,తేదీలలో కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టామని , 23వ న కలెక్టర్ కార్యాలయాల ముట్టడి చేసి , 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

# స్నేహాన్ని మించింది మరోకటి ఈ లోకంలో లేదు



కరీంనగర్ ఆగష్టు 7 ప్రజాపాలన :స్నేహాన్ని మించింది మరోకటి ఈ లోకంలో లేదని,మనిషికెదురయ్యే బాదరాబందాలు స్నేహంతోనే దూరం కాగలవని ఏసీపీ ప్రతాప్ అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రెస్ భవన్ లోఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజలో దేనినైనా కొనచ్చు గానీ, స్నేహాన్ని మాత్రమం కొనలేమన్నారు.ఈ జీవిత లముద్రాన్ని దాటడానికి స్నేహాన్ని మించిన నావ మరొకటి ఈ సమాజంలో లేదన్నారు. కలిమి, లేమి అనేది ఉండబోదని సమానంగా చూసేది ఒక్క స్నేహంలో ఉంటుందన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం రోజున స్నేహితుల దినోత్సవం సందర్భంగా గత 25 సంవత్సరాలుగా మా సంస్థ ద్వారా ఎందరికో ప్రతిభ గలవారిని ఎంపిక చేస్తూ అవార్డులను ప్రధానం చేస్తున్నామని ఫ్రెండ్స్ కల్తరల్ అకాడమీ వ్యవ్థాపక అధ్యక్షుడు సొల్లు అజయ వర్మ అన్నారు. ఈ సంవత్సరం కూడా యువతి, యువకులలోని ప్రతిభను గుర్తించేందుకు యువ ఎక్స్ లెన్స్ అవార్డు 2022 పలు రంగాలలో విశిష్ట సేవాలను అందిస్తున్న వారికి ఉత్తమ సేవా పురస్కార్ 2022 ల ప్రధానోత్సవ వేడుకల మహోత్సవాన్ని జరుకుంటున్నామన్నారు. స్నేహానికన్న మిన్న లోకాన లేదురా స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం స్నేహానికి వయసుతో సంబంధం లేదన్నారు.. ఆడైనా మగైనా స్నేహం స్నేహితులందరూ ఒక్కటేనని, నాకు ముఖ్యమైన స్నేహితుడు అన్నిటికీ అండగా నిలిచిన ప్రాణ మిత్రుడు బండి సంజయ్, అన్న కృష్ణ కిరణ్ మా అమ్మ మా నాన్న నా ప్రాణ స్నేహితులు ఇలాంటివారి గడపడం నా అదృష్ట భావిస్తున్నాని అజయ్ గుర్తు చేసుకున్నారు. అకాడమీ ప్రధాన కార్యదర్శిమిలి నియం శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, ప్రశాంత్, డాక్టర్ బండి అభినవ, అమ్మ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సుజాత రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి వేదిక్ జ్యోతిర్నిలయం వారి 30వ వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):జ్యోతిష్య శాస్త్రం లో నిష్ణాతులుగా పేరొందిన గాయత్రి వేదిక్ జ్యోతిర్నిలయం వారి 30వ వార్షికోత్సవ వేడుకలు సోమాజిగూడ లోని పర్యాటక భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిలయం నిర్వాహకులు నిమ్మగడ్డ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ తమ తాత గారైన పద్మభూషణ్ ఉప్పలూరి గణపతి శాస్త్రి ద్వారా జ్యోతిష్యం లో ప్రావీణ్యం సంపాదించినట్లు తద్వారా యజ్ఞయాగాదులు వేద పండితులచే,




ఘనాపాఠి లతో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఇవే కాకుండా న్యూమరాలాజీ ప్రకారం కంపెనీల పేర్లు, సిగ్నేచర్ లలో లోపాలను సవరించడం, జమాలజీ ద్వారా నవరత్నాల సప్లై, రత్న శుద్ధి చేయడం గత 30 ఏళ్ళు గా జ్యోతిర్నిలయం ద్వారా నిర్వహించామన్నారు.తమ వినియోగదారుల తృప్తి, నమ్మకం తోనే ఇన్ని సంవత్సరాలనుండి విజయవంతంగా ఈ సంస్థ ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# టీ కాంగ్రెస్ లో కల్లోలం



హైదరాబాద్, ఆగస్టు 7:తెలంగాణ కాంగ్రెస్ లో కల్లోలం రేగింది. అగ్రనేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటం ప్రకంపనలు రేపుతున్నాయి. అయితే టీ-కాంగ్రెస్ రాజకీయం అంతా ఒక్కసారిగా ఢిల్లీకి మారింది. కోమటిరెడ్డి బ్రదర్స్ ఒకవైపు, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మరోవైపు ఢిల్లీ వేదికగా సాగించిన రాజకీయం తెలంగాణ కాంగ్రెస్ లో అలజడి పుట్టిస్తోంది. అయితే ఇవన్నీ హస్తినలోని 10 జన్‌పథ్ చుట్టే జరుగుతున్నా.. ఏఐసీసీ ఏం చేస్తోందన్న ప్రశ్న ఇప్పుడు అందరి ఆలోచనల్లో మెదులుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దాసోజు శ్రవణ్ లాంటి అతి కీలకమైన వ్యక్తులు పార్టీని వీడుతుంటే.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిశ్చేష్టగా వ్యవహరించడం సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది.రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ లో తొలుత కాంగ్రెస్ అధిష్టానం కొంత ప్రయత్నాలు చేపట్టింది. అగ్రనేతలు దిగ్విజయ్ సింగ్, భట్టి విక్రమార్క, వంశీచందర్, ఉత్తమ్ తో రాయబారం సాగించింది. కానీ రాజగోపాల్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గబోయేది లేదని స్పష్టం చేయడంతో చేసేదేమి లేక అధిష్టానం నిర్ణయం కోసం ఎదురు చూడసాగారు నేతలు. ఇంతలో గత సోమవారం రాష్ట్ర నేతలకు ఏఐసీసీ నుండి పిలుపు వచ్చింది. ఈ అంశంపై చర్చించేందుకు ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో అరగంట పాటు మంతనాలు సాగించారు. ఈ చర్చలో పార్టీ రాష్ట్ర వ్యవహరాల ఇన్ ఛార్జీ మాణిక్కం ఠాగూర్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్ పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క, ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డిలు పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డిపై వేటు వేయాలా? వద్దా? అనే అంశంపై సమాలోచనలు చేశారు. రాజగోపాల్ రెడ్డి ప్రకటనకు కంటే ముందే అతడిపై వేటు వేయాలని అధిష్టానం భావిస్తుండగానే.. అంతలోనే ఆయన పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటన చేసేశాడు. దాంతో పార్టీ బహిష్కరించడం కంటే ముందే రాజగోపాల్ రెడ్డి తానే తప్పుకున్నట్లైంది. ఈ క్రమంలో శుక్రవారం రేవంత్ రెడ్డి విషయంలో దాసోజు శ్రవణ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పార్టీని వీడటం వెనుక పార్టీ పెద్దల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతోందనే టాక్ వినిపిస్తోంది.పెద్ద ఎత్తున ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పార్టీ నుండి వీడి వెళ్తుంటే.. అధిష్టానం కనీసం సంప్రదింపులు జరపలేదనేది అసంతృప్తుల ఆరోపణలు. 2018 ఎన్నికల తర్వాత 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేరే పార్టీలో చేరుతుంటే.. ఈ అంశంలో పార్టీ పెద్దలు సీరియస్ గా వ్యవహరించలేదనే విమర్శలు ఉన్నాయి. తాజాగా పార్టీలోకి చేరికలను రేవంత్ రెడ్డికి అనుమతి ఇచ్చిన అధిష్టానం.. అప్పటికే ఆ స్థానాల్లో ఉన్న సీనియర్లను బుజ్జగించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందనే మాట వినిపిస్తోంది. సీనియర్లకు భరోసా కల్పించకుండానే కొత్తవారిని చేర్చుకోవడం, అందులో కొందరు పార్టీ కష్టకాలంగా ఉండగా వదిలేసి ఇప్పుడు వస్తున్న వారు ఉండటం మరింత అగ్గిరాజుకోవడానికి కారణం అవుతోంది. ఇదిలా ఉంటే శుక్రవారం ఢిల్లీ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ లో జరిగిన నాటకీయ పరిణామాలు అంతా ఇంతా కాదు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఓ వైపు రేవంత్ పై గుర్రుగా ఉన్నారు. తనను వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డి విమర్శలు చేశారని వెంకట్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఓ క్లారిటీ రాకముందే.. ఎన్నికల్లో ఆయనకు వ్యతిరేకంగా పనిచేసిన చెరుకు సుధాకర్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పించారు రేవంత్ రెడ్డి. అది కూడా మల్లికార్జుక ఖర్గే లాంటి పెద్ద నేతల సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించడం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని చిర్రెత్తుకొచ్చేలా చేసింది. ఈ పరిణామంతో ఆయన ఒక్కసారిగా రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మరోవైపు ఢిల్లీకి వచ్చి రాజగోపాల్ రెడ్డి అమిత్ షాతో భేటీ అయి తాను పార్టీలోకి వస్తున్న సంగతిని ఖరారు చేశారు. పార్టీ ప్రధాన కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఇంతటి పరిణామాలు జరుగుతుంటే.. ఏఐసీసీ పెద్దలు మాత్రం చొరవతీసుకుని రాష్ట్ర నేతలతో చర్చించలేకపోయారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ పట్ల ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే రాబోయే రోజుల్లో అధికారం కాదు కదా.. కాంగ్రెస్ ఉనికి పోరాటం చేయక తప్పదనే హెచ్చరికలు రాజకీయ వర్గాల నుండి వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా పార్టీని గాడిన పెట్టేందుకు ఏఐసీసీ రంగంలోకి దిగుతుందా? లేక చేతులు కాలాక ఆకులు పట్టున్న చందంగా పరిస్థితి చేజారాక రంగంలోకి దిగుతుందా? అనేది కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.



# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 08, ఆగస్టు 2022


## మహా కుంభకోణంలో దీదీ ఉక్కిరిబిక్కిరి

2014 లోనే బయిటకొచ్చిన ఈ కుంభకోణంపై నిరసన కొనసాగుతున్నా ప్రభుత్వం సరిదిద్దుకోకపోగా సమర్థనలతో సరిపెట్టింది. 2018 నాటికి ఇది తీవ్ర రూపం తీసుకుంది. సిపిఎం ఎం.పి వికాస్ రంజన్ భట్టాచార్య హైకోర్టులో కేసు వేశారు. మరో వంక నష్టపోయినవారి నిరసన దీక్షలు కొనసాగాయి. రాష్ట్రం మూలమూలలా ఈ స్కామ్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు వెలశాయి. నినాదాలు హోరెత్తాయి. అప్పటి నుంచి అటు ప్రత్యక్ష పోరాటం ఇటు న్యాయ పోరాటం కూడా ఉధృతమవుతూ వచ్చాయి. మమత మూడోసారి గెలిచాక కోర్టులో విచారించే న్యాయమూర్తులు కూడా బెదిరింపులు ఎదుర్కొన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతున్నట్టు మమత చెబుతున్నా రాజకీయ బేరసారాలు సాగుతూనే వచ్చాయి. శారదా స్కాం, నారదా స్కాం ఇంకా వివిధ సంస్థల్లో అక్రమాలకు పాల్పడిన ముఖ్య నేతలు నెమ్మదిగా బిజెపిలో చేరి దర్యాప్తును తాత్కాలికంగా తప్పించుకున్నారు. మొన్నటి దాకా జాతీయ ప్రత్యామ్నాయ నేతగా ప్రచారం చేసుకున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కసారిగా ఉనికిని కాపాడుకోవడానికి ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. నిరాడంబర మూర్తిగా, నీతినిజాయితీల నిప్పుకణికగా ఆమెను చిత్రించిన బడా మీడియా ఇప్పుడు కథ మార్చేస్తున్నది. ప్రపంచంలోనే అరుదైన కమ్యూనిస్టు విజయగాధగా చరిత్రకెక్కిన వామపక్ష సంఘటన మూడున్నర దశాబ్దాల పాలన సహించలేని శక్తుల అండతో ఆశాదీపంగా చూపించబడిన అక్క (దీదీ) ఇప్పుడు చిక్కుల్లో చిక్కిపోయారు. రోత పుట్టించే స్కూల్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సి) కుంభకోణంలో పుట్టలు పుట్టలుగా కోట్లు బయిటపడ్డాక తృణమూల్ సర్కార్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. భవిష్యత్ పరిణామాలు తెలుసుగనకే మమత రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలోనే రాజకీయ పిల్లిమొగ్గలు వేశారు. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా నిలిచిన మాజీ మంత్రి పార్థా చటర్జీ అరెస్టు, యాభై కోట్ల పట్టివేత తర్వాత మరింత దిగిపోయి మోడీతో తక్షణ సమావేశానికి తొందరపడుతున్నారు. ఎస్ఎస్‌సి పాఠశాల టీచర్ల నియామకం కోసం పరీక్షలు నిర్వహిస్తుంది. వామపక్ష ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధతో గొప్ప ప్రగతి సాధించింది. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు అక్కడ విస్తరించలేదంటే కారణం ప్రభుత్వ విద్యారంగం సమర్థంగా నడవడమే. ఆ కాలంలో టీచర్ల నియామకం ఎలాంటి జోక్యాలు లేకుండా నిబంధనల ప్రకారం నడిచింది. మమతా బెనర్జీ అధికారంలోకి వచ్చాక కొద్ది కాలంలోనే ఇదంతా గోల్‌మాల్‌గా మారింది. నియామకం కోసం పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకున్నవారికి ఉద్యోగాలు హుళక్కి కాగా అంతు తెలియని రీతిలో వెనకనున్న వారు అవలీలగా పోస్టులు సంపాదించారు. 2013లో టెట్ ఫలితాలలో కేవలం 1.07 శాతం అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించినట్టు ప్రకటించారు. 55 లక్షల మంది అభ్యర్థులు రాసినట్టు మొదట వివరాలు రాగా తర్వాత హఠాత్తుగా 45 లక్షల మంది మాత్రమే రాసినట్టు ప్రకటించారు. తర్వాత 17 లక్షల 72 వేలకు కుదించారు. 18,792 మంది అర్హత సాధించారని వెల్లడించారు. ఇదంతా పెద్ద బూటకమని, పరీక్షా పత్రాలను తృణమూల్ కార్యాలయంలోనే దిద్దారని కూడా బహిర్గతమైంది. తద్వారా తమ బంధుమిత్రులను, కార్యకర్తలను మాత్రమే ఎంపిక చేశారు. కల్నా నియోజక వర్గ ఎంఎల్ఎ కుటుంబంలో ఎనిమిది మందికి పోస్టింగులు వచ్చాయంటే అర్థం చేసుకోవచ్చు. ముకుల్ రారు, పార్థా చటర్జీ, మదన్ మైత్రాల కమిటీ ఈ నియామకాలు ఖరారు చేసింది. 2014 లోనే బయిటకొచ్చిన ఈ కుంభకోణంపై నిరసన కొనసాగుతున్నా ప్రభుత్వం సరిదిద్దుకోకపోగా సమర్థనలతో సరిపెట్టింది. 2018 నాటికి ఇది తీవ్ర రూపం తీసుకుంది. సిపిఎం ఎం.పి వికాస్ రంజన్ భట్టాచార్య హైకోర్టులో కేసు వేశారు. మరో వంక నష్టపోయినవారి నిరసన దీక్షలు కొనసాగాయి. రాష్ట్రం మూలమూలలా ఈ స్కామ్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు వెలశాయి. నినాదాలు హోరెత్తాయి. అప్పటి నుంచి అటు ప్రత్యక్ష పోరాటం ఇటు న్యాయ పోరాటం కూడా ఉధృతమవుతూ వచ్చాయి. మమత మూడోసారి గెలిచాక కోర్టులో విచారించే న్యాయమూర్తులు కూడా బెదిరింపులు ఎదుర్కొన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతున్నట్టు మమత చెబుతున్నా రాజకీయ బేరసారాలు సాగుతూనే వచ్చాయి. శారదా స్కాం, నారదా స్కాం ఇంకా వివిధ సంస్థల్లో అక్రమాలకు పాల్పడిన ముఖ్య నేతలు నెమ్మదిగా బిజెపిలో చేరి దర్యాప్తును తాత్కాలికంగా తప్పించుకున్నారు. ముకుల్ రారు, అభిషేక్ బెనర్జీ, సువేంద్రు అధికారి ఇలా మమత బృందంలో కీలక నేతలు చాలామంది బిజెపిలో చేరారు. వారంతా బిజెపి శిబిరంలో చేరి రక్షణ పొందడమే గాక తమ లోగుట్టు వెల్లడించారని పరిశీలకుల అభిప్రాయం. బెంగాల్ వామపక్షాలు, మీడియా కూడా అనేక అవినీతి వ్యవహారాలు బయిటపెడుతున్నా కేంద్రం సకాలంలో చర్యలు తీసుకోలేదు. శారదా స్కాంలో చిట్‌ఫండ్ వ్యాపారం సొమ్మును మీడియా లోకి మళ్లించడం, మమత అనుకూల ప్రచారంతో ఓటర్లను మభ్యపెట్టడం వీరి వ్యూహంగా నడిచింది. వాస్తవానికి సింగూరు నందిగ్రామ్‌లపై దుష్ప్రచారం వెనక కూడా ఇదే వుంది. సిపిఎంను దెబ్బతీసేందుకు ఆరోజును మావోయిస్టులు, ముస్లింలీగ్, బిజెపి, కాంగ్రెస్ కూడా చేతులు కలిపిన చరిత్ర ఇప్పుడు గుర్తుకు వస్తుంది. అరాచకం మూర్తీభవించిన మమతను వీరనారిగా, పేదల మనిషిగా వీరంతా ప్రచారం మోగించారు. వామపక్ష పాలనలో తప్పులు కొన్ని దొర్లి వుండవచ్చు గాని అవినీతి మచ్చ అసలు చూపించలేక అసత్య ప్రచారాలు చేపట్టారు. కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులన్నీ కలసి మమతను గెలిపించారు. సాదా చీర, సామాన్యమైన ఇల్లు అంటూ ఆమె నిరాడంబరతను వేనోళ్ల కీర్తిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారు (మమత పేదల కాలనీలో వున్నట్టు చెప్పుకున్నా ఆ ఇంటి మరమ్మతులకు, జనావాసంలో ఆమె రక్షణకు మామూలు కంటే ఎక్కువ ఖర్చవుతుంది. నిజానికి జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్యతో సహా ఎవరూ ముఖ్యమంత్రి నివాసంగా భవనం తీసుకోలేదు. జ్యోతిబసు స్వంతింట్లోనే వుండేవారు. బుద్ధదేవ్ ప్రభుత్వ గృహ సముదాయంలో వున్నారు. అసలు బెంగాల్‌కు ముఖ్యమంత్రి నివాసం అంటూ లేదు). ఏమైనా వ్యక్తిగత నిరాడంబరత మాటున నీతినిబంధనలు ఎలా పాతరేశారో ఇప్పుడు ఖచ్చితమైన ఆధారాలతో దొరికిపోయింది. తమ ప్రత్యర్థులపైన కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎన్ఐఎ వంటి వాటిని కేంద్రం దుర్వినియోగపరుస్తున్న మాట నిజమే. పార్లమెంటు సమావేశాల సమయంలో తృణమూల్‌తో సహా వివిధ ప్రతిపక్షాలు దీనిపై ఒక ప్రకటన చేశాయి కూడా. అయితే అవినీతి ఆరోపణలకు ఖచ్చితమైన ఆధారాలున్నప్పుడు దర్యాప్తు వద్దని దాని ఉద్దేశం కాదు. ఈ దర్యాప్తులలో ద్వంద్వనీతి అన్నది సమస్య. ఇప్పుడు ఎస్ఎస్‌సి వ్యవహారంలో కూడా దర్యాప్తు హైకోర్టు ఆదేశాలతో జరుగుతున్నది. టెలికాం కుంభకోణంలో అప్పటి మంత్రి సుఖ్‌రాం ఇంటిపై దాడి చేసినపుడు విపరీతంగా అవినీతి సొమ్ము పట్టుబడింది. ఆ సమయంలో కార్టూనిస్టు ఆరె.కె లక్ష్మణ్ ఒక చిత్రం వేశారు. 'ఏమిటి... చిన్న నోట్ రాసుకుందామంటే కాగితం ముక్క లేదు! అంతటా ఈ నోట్ల కట్టలైతే ఎలా చావను?' అని సుఖ్‌రాం తన పి.ఎ తో అంటూ వుంటాడు.

# లాటిన్ అమెరికా దేశాలలో వామపక్ష విజయాల స్వభావం

కరోనా కారణంగా తలెత్తిన సమస్యలు ఒక పక్క.. తమ దేశాలు ఎగుమతి చేసే ముడిసరుకుల ధరల పతనం ఇంకో పక్క...ఈ దేశాలకు సవాలుగా ఉన్నాయి. ప్రజల ఆకలి తీర్చాలంటే ఈ పరిస్థితుల్లో ఆ ప్రభుత్వాలకు ధనం కావాలి. దానిని దేశంలోని పెట్టుబడిదారీ వర్గం అయినా సమకూర్చాలి. లేదా తమ దేశాలు ఎగుమతి చేసే ముడిపదార్థాల ధరలైనా పెరగాలి. అంటే తమ దేశంలోని బూర్జువా వర్గంతోనైనా ఈ ప్రభుత్వాలు తలపడాలి. లేదా అమెరికన్ సామ్రాజ్యవాదంతోనైనా తలపడాలి. తమ తమ దేశాల్లో నెలకొన్న సంక్షోభాన్ని నివారించడానికి నిరాకరించే దేశీయ, విదేశీ పెట్టుబడిదారీ వర్గంతో ఈ ప్రభుత్వాలు ఏ మేరకు, ఏ విధంగా తలపడి నెగ్గుకురాగలవన్నదే ముందున్న సవాలు. ఆగస్టు 7వ తేదీన కొలంబియాలో గుస్తావో పెట్రో అనే నూతన అధ్యక్షుడు, ఫ్రాన్సిస్ మార్క్వెజ్ అనే నూతన ఉపాధ్యక్షురాలు అధికారాన్ని చేపట్టనున్నారు. వీరిద్దరూ కొలంబియాలోని వామపక్ష ఉద్యమాలలో కాకలు తీరిన యోధులు. 1810లో కొలంబియా కి స్వాతంత్ర్యం వచ్చింది. ఆ తర్వాత ఏర్పడనున్న మొట్టమొదటి వామపక్ష ప్రభుత్వం ఇదే. అక్కడికి రెండు నెలల తర్వాత, అక్టోబర్ 2న బ్రెజిల్ దేశ ప్రజానీకం దేశాధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల మొదటి రౌండ్ లో పాల్గొంటారు. గతంలో బ్రెజిల్ అధ్యక్షుడిగా వ్యవహరించిన వామపక్ష నేత లూలా ప్రస్తుత అధ్యక్షుడు బోల్సనారో మీద పోటీ చేస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం లూలా మితవాద బోల్సనారో కన్నా ఆధిక్యంలో ఉన్నాడు. బహుశా రెండో రౌండ్ అవసరం లేకుండానే, మొదటి రౌండ్ లోనే కావలసిన ఆధిక్యత లూలాకు రావచ్చునని పలువురు భావిస్తున్నారు. అవసరం పడితే, రెండో రౌండ్ ఎన్నికలు అక్టోబర్ 30న జరుగుతాయి. బ్రెజిల్ లో కూడా వామపక్షాలు విజయం సాధిస్తే, మొత్తం లాటిన్ అమెరికా లోని 20 దేశాలకు గాను సగం పైగా దేశాలలో వామపక్ష ప్రభుత్వాలు గాని, మధ్యేవాద-వామపక్ష ప్రభుత్వాలు గాని ఏర్పడినట్టు అవుతుంది. ఐతే, ఇప్పుడు వామపక్ష శక్తులు లాటిన్ అమెరికాలో కనపరుస్తున్న ఆధిక్య ధోరణిని 2000 దశకంలో తలెత్తిన "గులాబీ వెల్లువ" (పింక్ టైడ్)తో పోల్చలేము. ఆ కాలంలో వెనిజులాలో హ్యూగో చావెజ్ నాయకత్వంలో వామపక్ష శక్తులు విజయం సాధించడంతో ఆ వెల్లువ ప్రారంభమైంది. ఆ సమయంలో అమెరికా తన దృష్టినంతా మధ్య ప్రాచ్యం మీద కేంద్రీకరించింది. లాటిన్ అమెరికా దేశాల్లో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. అప్పటివరకూ అధికారాన్ని చెలాయించిన మిలిటరీ పాలకులమీద, నయా ఉదారవాద పాలకులమీద ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. "బొలివేరియనిజం" అనే పేరుతో చావెజ్ ఆనాడు పశ్చిమార్ధ భూగోళంలోని దక్షిణ భూభాగంలో లోతుగా పాతుకుపోయివున్న సామాజిక సమస్యల పరిష్కారాన్ని, ప్రాంతీయ సమైక్యతను జోడించి ముందుకు తెచ్చాడు. పశ్చిమ భూగోళంలోని ఉత్తర భాగంలో ఉన్న సంపన్న పెట్టుబడిదారీ దేశాల మార్కెట్ల మీద ఆధారపడి వుండే పరిస్థితిని అధిగమించనంతకాలం, అమెరికన్ సైనిక బలగాల ఆధిపత్యం ఆ ప్రాంతంలో కొనసాగుతున్నంతకాలం తమ ప్రాంతపు మౌలిక సమస్యలను, ఆకలిని అధిగమించడం సాధ్యం కాదు అన్న విషయాన్ని ఆ ప్రాంతంలోని ప్రజలు స్పష్టంగా గుర్తించారు. వెనిజులా నుండి అర్జెంటీనా వరకూ సాగిన బొలివేరియన్ ప్రయోగాలను సామ్రాజ్యవాద వ్యతిరేకత బలంగా ప్రభావితం చేసింది. 2000 దశకం నాటి పరిస్థితుల కన్నా నేడు మరింత అనిశ్చిత పరిస్థితులు నెలకొనివున్నాయి. ప్రస్తుతం వామపక్ష శక్తులు సాధించిన ఎన్నికల విజయాలను ఈ నేపథ్యంలో



చూడాలి. అమెరికన్ ఆర్థిక వ్యవస్థ 20 ఏళ్ళ క్రితంతో పోల్చితే నేడు మరింత బలహీన పడింది. అందువలన అమెరికన్ సామ్రాజ్యవాదం అప్పటికన్నా ఎక్కువ అశక్తతతో ఉంది. చైనా, రష్యాలను ఎలాగైనా బలహీనపరచాలని అమెరికా చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం, వాషింగ్టన్ ఆదేశాలను రోజురోజుకూ బేఖాతరు చేసే ధోరణి ప్రపంచంలో పెరగడం మనం చూస్తున్నాం. ఈ పరిణామాల ఫలితంగా లాటిన్ అమెరికాలో ఒక కొత్త ఊపు మనకు కనిపిస్తోంది. మెక్సికో అధ్యక్షుడు అండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఓబ్రడార్ విదేశీ వ్యవహారాల విషయంలో ప్రదర్శించిన స్వతంత్ర వైఖరి వంటిదే ఇప్పుడు దక్షిణాఫ్రికా నుండి ఇండోనేషియా వరకూ పలు దేశాలలో కానవస్తోంది. ఐతే, ఇదే సమయంలో ప్రపంచవ్యాప్త ద్రవ్యోల్బణ సంక్షోభం, రుణ లభ్యత సమస్య, వాషింగ్టన్ నుండి వస్తున్న అడ్డగోలు బెదిరింపులు - వీటి వలన పలు దేశాలు అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ముఖాముఖి సవాలు చేయడానికి సిద్ధపడడం లేదు. చైనా, రష్యా దేశాలపై అమెరికా వాణిజ్య ఆంక్షల రూపంలో సాగిస్తున్న ప్రచ్ఛన్న యుద్ధంలో పలు లాటిన్ అమెరికా దేశాలు చిక్కుకుపోయాయి. అందుచేత అవి ఆ యుద్ధంలో ఎటూ మొగ్గు చూపకుండా మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తిరిగి కోలుకునేవరకూ వేచివుండే వైఖరిని చేపట్టాయి. ఈ లోపు తమ దేశాల ప్రజలకు మౌలికమైన సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేయడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాయి. అందువలన ఇప్పుడు మనం చూస్తున్నది బొలివేరియన్ విప్లవం యొక్క రెండవ దశ మాత్రం కాదు. బ్రెజిల్, కొలంబియా దేశాలు ప్రస్తుతం సాగుతున్న వెల్లువకు మంచి ఉదాహరణలు. ఇదే ధోరణి చిలీ, మెక్సికో దేశాలలో కూడా కానవస్తున్నప్పటికీ, అక్కడి ఆర్థిక వ్యవస్థలు అమెరికా దన్నుతో వ్యవహరించే పాలక వర్గాల చేతుల్లో చిక్కుకుని వున్నాయి. చిలీ లోని మధ్యేవాద-వామపక్ష ప్రభుత్వం గేబ్రియల్ బోరిక్ నాయకత్వంలో ఉంది. దేశంలోని రాగి గనులను జాతీయం చేస్తామని ఆ ప్రభుత్వం ప్రకటించింది. కాని అక్కడ బలంగా ఉన్న బూర్జువా వర్గం ప్రభుత్వాన్ని అడుగు ముందుకు వేయనివ్వలేదు (1972లో అప్పటి చిలీ అధ్యక్షుడిగా ఉన్న సాల్వడార్ అలెండీ రాగి గనులను జాతీయం చేశారు. ఆ మరుసటి ఏడాదే ఆ ప్రభుత్వాన్ని కుట్రతో కూలదోశారు. అది జరిగిన 50వ సంవత్సరంలో మనం ఉన్నాం). అక్కడి పాత పెట్టుబడిదారీ వర్గం ఆ కాలపు సామాజిక ఆధిపత్యాన్నే ఇంకా కొనసాగిస్తోంది. దానికి శక్తివంతమైన అమెరికన్ సామ్రాజ్యవాదం పూర్తి దన్ను ఇస్తోంది. పైగా ఇప్పుడు సాగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారపు పెట్టుబడిదారీ వర్గం దానికి తోడైంది. కొలంబియా లో పెట్రో ప్రభుత్వం ఇంకా బాధ్యతలు చేపట్టనేలేదు. కాని కొత్త ప్రభుత్వం ఎటువంటి మౌలిక సంస్కరణలూ చేపట్టకూడదని అక్కడి సైన్యం ముందే హెచ్చరించింది (పెట్రో ప్రమాణ స్వీకారం నాడు భాగస్వామి కాకూడదన్న పంతంతో సైనిక దళాల ముఖ్యాధికారి జనరల్ జపాటీరో జులై నెలాఖర్లో రాజీనామా చేసేశాడు. ఇదీ అక్కడి పాలక వర్గాల వైఖరి). మిలిటరీ నియంతృత్వ పాలనలో అనుసరించిన 'పొదుపు చర్యల' పర్యవసానంగా, అణచివేత విధానాల ఫలితంగా, లాటిన్ అమెరికా దేశాల్లో రైతాంగం, కార్మికవర్గం సాపేక్షంగా చెదురుమదురుగా అయిపోయారు. వారు సంఘటితంగా లేరు. ఒక మౌలికమైన మార్పుల కోసం వత్తిడి చేయగల పరిస్థితిలో ఆ దేశాల్లోని కార్మికోద్యమాలు గాని, రైతాంగ ఉద్యమాలు గాని లేవు. ఉదాహరణకి పెరూ నే తీసుకోండి. అక్కడ వామపక్షవాది అయిన పెడ్రో కాస్టిల్లో అధ్యక్షుడిగా విజయం సాధించాడు. కాని అతను చేసిన వాగ్దానాలకు కట్టుబడి వ్యవహరించేలా వత్తిడి చేయడం అక్కడి సామాజిక, రాజకీయ ఉద్యమాలకు సాధ్యం కావడం లేదు. అర్జెంటీనా లో ప్రభుత్వం మళ్ళీ ఐఎంఎఫ్ పంచన చేరడంతో అక్కడ సంక్షోభం తిరిగి తలెత్తింది. ఐతే అక్కడున్నది వామపక్ష ప్రభుత్వమే. కాబట్టి లాటిన్ అమెరికా దేశాలలో ప్రస్తుతం జరుగుతున్న మార్పులు సోషల్ డెమాక్రటిక్ స్వభావం గల మార్పులుగానే చూడాలి తప్ప సోషలిస్టు స్వభావంగల మార్పులుగా భావించలేము.

### మన్రో సిద్ధాంతం - క్యూబా విప్లవం

రెండు వందల సంవత్సరాల క్రితం కొరబోబో యుద్ధంలో సైమన్ బొలివర్ నాయకత్వం లోని సైన్యాలు స్పెయిన్ దేశపు సామ్రాజ్యవాదుల సైన్యాలను ఓడించాయి. దాంతో స్పానిష్ సామ్రాజ్యవాదుల పెత్తనం ముగిసింది. లాటిన్ అమెరికా దేశాల స్వాతంత్ర్యానికి బాటలు పడ్డాయి. ఐతే, ఆ మరుసటి సంవత్సరం లోనే, 1823లో, అమెరికన్ ప్రభుత్వం మన్రో సిద్ధాంతాన్ని ప్రకటించింది. అమెరికా ఖండంలో జోక్యం చేసుకునే హక్కు యూరప్ దేశాలకు లేదని ఆ సిద్ధాంతం చెప్తుంది. ఐతే, అదే సమయంలో, అమెరికా ఖండాల్లో (ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా) ఎప్పుడైనా, ఎక్కడైనా అవసరమని తనకు తోచినప్పుడు రాజకీయంగా గాని, సైనిక పరంగా గాని తాను జోక్యం చేసుకోవచ్చునన్నది యు.ఎస్.ఎ. తనకు తాను అధికారాన్ని ఆపాదించుకున్నది. మన్రో సిద్ధాంతం అమెరికన్ సామ్రాజ్యవాదపు ఆధిపత్యాన్ని సమర్థించుకునే సిద్ధాంతం తప్ప వేరొకటి కాదు. ఈ సిద్ధాంతం పేరు చెప్పుకుని పలుమార్లు మధ్య అమెరికాలో, కరీబియన్ దీవులలో, దక్షిణ అమెరికా దేశాల్లో యుఎస్ఎ జోక్యం చేసుకుంది. ఈ మధ్యనే, 2009లో హొండూరాస్ లో ఏర్పడ్డ ప్రభుత్వాన్ని కూలదోసింది. ఇప్పుడు క్యూబా, నికరాగ్వా, వెనిజులా దేశాల్లో ప్రభుత్వాలను కూలదోసే కుట్రలకు పాల్పడుతోంది.

మన్రో సిద్ధాంతం యూరోపియన్ సామ్రాజ్యవాద పెత్తనాన్ని అంతం చేయడానికి తీసుకువచ్చింది కాదని, దాని స్థానంలో యుఎస్ఎ పెత్తనం చేబట్టి జోక్యం చేసుకోడాన్ని సమర్థించడానికి తీసుకువచ్చారని స్పష్టం కావడంతో మన్రో సిద్ధాంతానికి వ్యతిరేకత మొదలైంది. నిజానికి, 1833లో అర్జెంటినా నుండి మాల్వినాస్ దీవులను బ్రిటన్ బలిమిన స్వాధీనం చేసుకున్నప్పుడు అమెరికా నోరెత్తలేదు. లాటిన్ అమెరికా దేశాల్లో యూరోపియన్ గుత్త పెట్టుబడుల ప్రవేశానికి అమెరికా ఏనాడూ అభ్యంతరం చెప్పలేదు. 1846-48 మధ్య అమెరికా మెక్సికోలో జోక్యం చేసుకుని ఆ దేశపు భూభాగంలో మూడవ వంతు ఆక్రమించుకుంది. మెక్సికో సార్వభౌమాధి కారాన్ని అతిక్రమించింది. ఈ రెండు ఘటనలూ మన్రో సిద్ధాంతపు అసలు స్వభావం ఏమిటో ఆనాడే తేటతెల్లం చేశాయి. 1948లో ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ ఏర్పడింది. దానికి మన్రో సిద్ధాంతం ప్రాతిపదిక అని ప్రకటించారు. ఫైడల్ కాస్ట్రో "ఇది వలసాధిపత్య వేదిక" అని అభివర్ణించారు.

1959లో జరిగిన క్యూబన్ విప్లవం మన్రో సిద్ధాంతాన్ని నేరుగా సవాలు చేసింది. అమెరికా పెత్తనాన్ని ఎదిరించి దేశ ప్రజల సార్వభౌమాధికారాన్ని నిలబెట్టింది. ప్రజలు సామాజికంగా అభివృద్ధి చెంది గౌరవ ప్రదంగా జీవించే హక్కును తిరిగి ప్రతిష్టించింది. క్యూబాలో సాధించిన సోషలిస్టు విప్లవం ఇచ్చిన స్ఫూర్తితో లాటిన్ అమెరికా దేశాల్లో అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాట్ల వెల్లువలు వరుసగా తలెత్తాయి. అత్యంత క్రూరమైన హింసాకాండకు తెగబడి, సైనిక తిరుగుబాట్లను ప్రోత్సహించి అమెరికా ఈ తిరుగుబాట్లను అణచివేసింది. దీనికి "ఆపరేషన్ కాండర్" అని పేరు. 1964లో బ్రెజిల్ తో మొదలై 1976లో అర్జెంటినా వరకు ఈ కుట్రలు జరిగాయి. దాంతో క్యూబా చూపించిన ప్రత్యామ్నాయం వెంట తక్కిన లాటిన్ అమెరికా దేశాల అడుగులు పడలేదు. కాని, అమెరికా ఎంతగా దిగ్బంధం చేసినా, అది క్యూబాలో సోషలిజం ముందుకు సాగిపోడాన్ని అడ్డుకోలేకపోయింది. క్యూబా అంతర్జాతీయంగా సంబంధాలను కూడా బలపరుచుకోగలిగింది. ఆ తర్వాత 1979లో తిరుగుబాట్ల రెండో వెల్లువ తలెత్తింది. నికరాగ్వా తో మొదలై, గ్రెనడా వరకు ఈ వెల్లువ ప్రభావం చూపింది. కాని, అమెరికన్ సామ్రాజ్యవాదం మాదకద్రవ్యాల వ్యాపారాలు సాగించే సాయుధ ఉగ్రవాద ముఠాలతో కుమ్మక్కై ఆ రెండో వెల్లువను అణచివేసింది. 1999లో వెనిజులాలో చావెజ్ గెలుపుతో మూడో వెల్లువ తలెత్తింది. దాన్నే 'గులాబీ వెల్లువ' అని అంటాం. ముడి సరుకుల రేట్లను ఏకపక్షంగా తగ్గించడం, వెనిజులా దేశపు బ్యాంకు అకౌంట్లను స్తంభింపజేయడం వంటి తప్పుడు వాణిజ్య విధానాలను అనుసరించడం ద్వారా అమెరికా ఈ గులాబీ వెల్లువను దెబ్బ తీయడానికి పూనుకుంది. ఆ యా లాటిన్ అమెరికన్ దేశాల్లో పెట్టుబడిదారీ వర్గాల పట్టును సవాలు చేయగల సామాజిక, రాజకీయ ఉద్యమాల నిర్మాణం లేనందువలన ఈ తిరుగుబాట్లు కూడా విజయం సాధించలేకపోయాయి. ఐతే మరోవైపు క్యూబా ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది.

ప్రస్తుతం నాలుగో వెల్లువ సాగుతోంది. 1959లో క్యూబా విప్లవం విజయం సాధించిన తర్వాత వచ్చిన నాలుగో వెల్లువ ఇది. ఇది ప్రాధాన్యత గలిగినదే అయినా, దానిని అతిగా అంచనా వేయకూడదు. ఈ వెల్లువలో అధికారంలోకి వచ్చిన వామపక్ష ప్రభుత్వం ఏదైనా, మధ్యేవాద-వామపక్ష ప్రభుత్వమైనా, తమ తమ దేశాల్లో నెలకొన్న సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వుంటుంది. కరోనా కారణంగా తలెత్తిన సమస్యలు ఒక పక్క...తమ దేశాలు ఎగుమతి చేసే ముడిసరుకుల ధరల పతనం ఇంకో పక్క...ఈ దేశాలకు సవాలుగా ఉన్నాయి. ప్రజల ఆకలి తీర్చాలంటే ఈ పరిస్థితుల్లో ఆ ప్రభుత్వాలకు ధనం కావాలి. దానిని దేశంలోని పెట్టుబడిదారీ వర్గం అయినా సమకూర్చాలి. లేదా తమ దేశాలు ఎగుమతి చేసే ముడిపదార్థాల ధరలైనా పెరగాలి. అంటే తమ దేశంలోని బూర్జువా వర్గంతోనైనా ఈ ప్రభుత్వాలు తలపడాలి. లేదా అమెరికన్ సామ్రాజ్యవాదంతోనైనా తలపడాలి. తమ తమ దేశాల్లో నెలకొన్న సంక్షోభాన్ని నివారించడానికి నిరాకరించే దేశీయ, విదేశీ పెట్టుబడిదారీ వర్గంతో ఈ ప్రభుత్వాలు ఏ మేరకు, ఏ విధంగా తలపడి నెగ్గుకురాగలవన్నదే ముందున్న సవాలు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం..



జగిత్యాల తస్టు, 07 (ప్రజాపాలన ప్రతినిధి): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చేనేత సహకార సంఘంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనీ మార్కండేయ చిత్ర పటానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే లు డా.సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, సుంకే రవి శంకర్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసినారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను సన్మానించి, పలు పాఠశాలలో నిర్వహించిన చేనేత పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గతంలో ఉన్న పరిస్థితులు, ఇప్పటి పరిస్థితులు పద్మశాలి లు గమనించాలని అన్నారు. ఉద్యమం సమయంలో ఆకలి చావులు జరుగుతున్న సమయంలో సిరిసిల్ల లో 2002 సమయంలో మీటింగ్ ఏర్పాటు చేసి 50 లక్షల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి దైర్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి ది అని అన్నారు. సహకార సంఘం భూమి పద్మశాలి లకు కేటాయించే విధంగా అవకాశాలను చూడాలని అధికారులను, సంగ సభ్యులను కోరారు. ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత బందు ముఖ్యమంత్రి ప్రకటన చేయటం ఆనందదాయకం అని అన్నారు. బతుకమ్మ చీరలు ప్రతి సం, కోటిన్నర చీరలు పవర్ లూమ్ 24 గంటల కరెంట్ ద్వారా లాభం చేకూరుతుందని చేనేత సహకార సంఘం లో వెయ్యి మంది ఉండేదని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల 10 మందికి పరిమితం అయ్యారు అని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ జి రవి, జిల్లా, పట్టణ పద్మశాలి అధ్యక్షులు రుద్ర శ్రీను, గౌరీ శ్రీనివాస్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మి నారాయణ, పద్మశాలి సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్



జగిత్యాల, ఆగస్టు 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నాయకులు భోగ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గౌరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి 10వేలు వితరణ..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలం కేశవపురం గ్రామంలో ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం విస్సన్నపేట గ్రామ వాస్తవ్యులు గోల్కొండ వెంకటకృష్ణారావు దంపతులు 10వేలు ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలు అందించిన ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులు,చావా తిరుమలరావు, సాదం రమేష్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ విరాళం అందజేసిన దంపతులకు ఆలయ కమిటీ తరఫున,కేశవపురం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిగండ్ల కృష్ణమూర్తి, కట్టా నాగేశ్వరావు,వనిగండ్ల నరసింహారావు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి ఈదులవాడ లో కూలిన ఇల్లు



ఆసిఫాబాద్ జిల్లా జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆసిఫాబాద్ మండలంలోని ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలో గల గొల్లగుడా గ్రామానికి చెందిన తూమోజు ప్రసాద్ ఇల్లు ఆదివారం కురిసిన భారీ వర్షానికి కూలిపోవడంతో ఆ గ్రామ సర్పంచ్ బూసి భీమేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ రెవిన్యూ శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరఫున ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. వీరి వెంట గ్రామస్తులు దాసరి మల్లేష్, రాజయ్య,తదితరులు ఉన్నారు.

# తెరాస ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకే భట్టి పాదయాత్ర



బోనకల్, ఆగస్టు 07 ప్రజా పాలన ప్రతినిధి: క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమై 75 సంవత్సరాలు అవుతున్న తరుణంలో ఆగస్టు 9వ తేదీ నుంచి మధిర శాసన సభ్యులు సిఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క జిల్లాలో తలపెట్టిన 75కిలోమీటర్ల పాదయాత్ర పై స్థానికమండల పరిధిలోని కలకోట గ్రామంలో డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ నివాసం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాదయాత్ర పై చర్చించటం జరిగింది. ఈ పాదయాత్ర ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మొదలై ఖమ్మం రూరల్, ఖమ్మం,వైరా, తల్లాడ, కల్లూరు మీదుగా పెనుబల్లి వరకు మొత్తం 75కిలోమీటర్ల మేరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను ఉద్దేశించి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ స్వరాజ్య సముపార్జన కోసం ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమ లక్ష్యం అనతి కాలంలోనే నెరవేరినప్పటికీ స్వేచ్ఛా భారత మిషన్‌లో మనం విజయం సాధించామా అనే విషయాన్ని ఒక్కసారి ఆలోచించుకోవాలని దుర్గారావు పేర్కొన్నారు. అందుకోసమే ప్రజాస్వామ్యం చచ్చిపోతున్న తరుణంలో తిరిగి బ్రతికించుకునేందుకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగుతుందని ఆయన అన్నారు. భారత దేశం ఆధునిక చరిత్రలో ఆగస్టు నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. శాంతి దూత అయిన మహాత్మాగాంధీ అహింస ద్వారానే స్వరాజ్య సముపార్జన సాధ్యమవుతుందని త్రికరణశుద్ధిగా నమ్మి ఆచరణలోచూపి స్వరాజ్య పోరాటానికి నైతిక బలంతో పాటు ప్రజా బలాన్ని కూడగట్టి 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత దేశానికి తిరిగి వచ్చినప్పటి నుంచి ఆయన ఇదే బాటలో ముందుకు సాగారని అన్నారు. సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన మార్గాలను ప్రచారం చేయడం ద్వారా మహాత్ముడు దేశాన్ని ముందుకు నడిపారని ఆయన అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు అధిక సంఖ్యలో పాల్గొని విక్రమార్క అడుగులో అడుగు వేస్తూ చివరి వరకు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ శాంతి యువత మార్గంలోని గొప్పదనాన్ని తెలియజేస్తూ గాంధీజీ చెప్పిన ప్రతి మాట, మంత్రమై యావత్‌దేశాన్ని ఉత్తేజితం చేసిందని,ఆగస్ట 8, 1942న ముంబైలోని గోవాలియా ట్యాంక్‌మైదానం నుంచి చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో దేశ స్వేచ్ఛ కోసం మహాత్ముడు పలికిన డూ ఆర్ డై అనే నినాదాన్నిచ్చి ముందుకు నడిచారని,ప్రస్తుతం భట్టి విక్రమార్క పాదయాత్రతో తెరాస ప్రభుత్వం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సమర శంఖం పూరించి ఈ నెల తొమ్మిదవ తేది నుంచి మొదలయ్యే పాదయాత్రలో ప్రజలు, కార్యకర్తలు ఆయన వెంట కలిసి నడిచి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు నల్లమోతు సత్యనారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా భద్రు నాయక్, బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గంగానని రాఘవరావు,అచ్చయ్య,కలకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిపీ, షుగర్ పేషెంట్లకు ప్రత్యేక మెగా క్యాంపు విజయవంతం




బోనకల్, ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: బీపీ షుగర్ పేషెంట్లు ప్రత్యేక మెగా క్యాంపును సద్వినియోగించుకోవాలని ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, ఆర్ఎంపీ డబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు లు కోరారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి , పేద ప్రజల ఆశాజ్యోతి, సిపిఐ సీనియర్ నాయకులు తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం మేఘ శ్రీ హాస్పటల్ నందు నిర్వహించే బీపీ, షుగర్ ప్రత్యేక మెగా క్యాంపు బీపీ, షుగర్ పేషంట్లకు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక క్యాంప్ లో రూ.100కే నెలకు సరిపడ బీపీ, షుగర్ మందులు అందజేస్తున్న బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. బిపీ, షుగర్ వ్యాధు లతో బాధపడుతున్నవారు వైద్యకోసం ఖమ్మం, ఇతరత్ర పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. వీరికి సమయంతో పాటు నెలకు రూ.1000 నుండి రూ.2000 వరకు ఖర్చు తప్పుతుందన్నారు. మండల ప్రజలు ఈ క్యాంప్ ను స్వదినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, బిజెపి నాయకులు ఏనుగు సుమన్ బాబు, క్యాంప్ నిర్వహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాధ్, సహాయకులు యంగల గిరి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఎస్సై ప్రాథమిక పరీక్ష



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 07(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో ఆదివారం నిర్వహించిన ఎస్ఐ ప్రాథమిక పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 6 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి, మధ్యాహ్నం 01 గంట వరకు నిర్వహించాలని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు పోలీస్ నోడల్ అధికారి గా అచ్చేశ్వర్ రావ్, రీజినల్ కోఆర్డినేటర్ గా శ్రీధర్ సుమన్, ప్రశ్నా పత్రాల పంపిణీ, బయోమెట్రిక్ హాజరు తదితర అంశాలను పర్యవేక్షించారు. జిల్లావ్యాప్తంగా 1492 మంది అభ్యర్థులకు గాను 1399 మంది హాజరయ్యారని. 99 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. 93.7 శాతం మంది అభ్యర్థులు కాగా అందరూ అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఎస్ ఐ పరీక్షల నిర్వహణలో ఇద్దరు రూట్ అధికారులు, 6గుర పరిశీలకులు,12 మంది ఇన్విజిలేటర్లు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర మండల పరిధిలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం వేడుకలు



మధిర ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి: ఎం ఎస్ పి మధిర నియోజకవర్గ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ రాయవరపు దేవదానం మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ సునీల్ మాదిగమధిర మండల కేంద్రంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి సునీల్ మాదిగ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం మందా కృష్ణ మాదిగ నడిపిన గుండెజబ్బుల ఉద్యమం ద్వారానే ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందని ఆరోగ్య శ్రీ పథకం నిరుపేదలకు వరం లాంటిదని అలాంటి పథకం స్ఫూర్తి ప్రదాతగా కృష్ణ మాదిగ ఉండటం చాలా గర్వకారణమని ఎంతోమంది చిన్న బిడ్డల ప్రాణాలు కాపాడిన చరిత్ర ఒక పేదవాడు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకునే ఘనత కృష్ణ మాదిగ కి దక్కుతుందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నిక



మధిర ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధిమధిర ఏరియా కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ నూతన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం శ్రీరస్తు కళ్యాణ మండపంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు అనంతరం 2022 మరియు 2025 సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగాదొడ్డ మురళీకృష్ణ అధ్యక్షులుగా.బొమ్మరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులుగా మక్కినేని కృష్ణ మైలవరపు.శ్రీనివాసరావు ప్రధానకార్యదర్శిగా కల్లూరి శ్రీనివాసరావు కోశాధికారిగా చైతన్య కుమార్ కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాసరావుకటికల శివారెడ్డికార్యవర్గసభ్యులుగాఉమామహేశ్వరరావు,గోపాలకృష్ణ,ఎల్విరెడ్డి,శ్రీనివాసరావు రామ శ్రీను, కృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు అదేవిధంగా హెూల్ సేల్ మెడికల్ కన్వీనర్ గా కోనా మణికంఠ ఎన్నికయ్యారు.

## సూరంశెట్టి ఉషారాణి సేవలు మరువలేనివి



మధిర రూరల్ ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి సూరంశెట్టి ఉషారాణి అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సూరంశెట్టి ఉషారాణి జ్ఞాపకార్థం నూతనంగా నిర్మించిన ఉషారాణి మందిరాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరం శెట్టి కుటుంబం మర్లపాడు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు సూరంశెట్టి ఉషారాణి సూరం శెట్టి కిషోర్ సూరం శెట్టి నాగభూషణం గ్రామ సర్పంచులు గా జడ్పిటిసిగా మండల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అనేక పదవులు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. అనంతరం సూరం శెట్టి కుటుంబం నూతనంగా నిర్మించిన గృహాన్ని మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు ఆవుల కిరణ్ అద్దంకి రవికుమార్ చిలువేరు బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన సుబ్రహ్మణ్యం



మధిర రూరల్ ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా నియామకమైన దేవరపల్లి సుబ్రహ్మణ్యం ఆదివారం ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవరపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మధిర కోర్టుకు ఏజీపీగా నియామకం అయ్యేందుకు కృషి చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి సహకరించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కి ఎమ్మెల్సీ తాత మధుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు టిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా కాపులందరినీ ఐక్యం చేస్తాం: భారతీయ కాపు ఐక్య వేదిక



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):దేశవ్యాప్తంగా ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు ప్రజలందరినీ ఏకం చేసేందుకు భారతీయ కాపు ఐక్యవేదిక కృషి చేస్తుందని జాతీయ అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. వేదిక మొట్టమొదటి సమావేశాన్ని ఆదివారం సోమాజిగూడలోని పర్యాటక భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి నాయకులు చెల్లా హరి శంకర్, సుబ్రమణ్యం, చక్రపాణి రామకృష్ణ విజయబాబు, లక్ష్మి లత, రామ కుమార్ లు హాజరై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ ఐక్యవేదికను బలోపేతం చేసేందుకు ఇటీవలే లోగోను ఆవిష్కరించినట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో నివసిస్తున్న కాపు కులస్తులను గుర్తించి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు వేదిక కృషి చేస్తుందని చెప్పారు. త్వరలోనే ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాతీయస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వేదిక ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ గా తోట రామ కుమారులు నియమించారు.

## జక్కంపూడి ఆధ్వర్యంలో గడియారాలు పంపిణీ..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్) :తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్కంపూడి ప్రేమలత, ఉపసర్పంచ్ సావినేని రాణీ, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోడ గడియారాలను ఆదివారం పంపిణీ చేశారు. గ్రామంలోని ముస్లిం, ఎస్సీ కాలనీల్లో వీటిని పంపిణీ చేశారు. ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహవేడుక పత్రిక, రిసెప్షన్ ఆగస్టు 17న ఖమ్మం లోని ఎస్ ఆర్ గార్డెన్ లో జరగనుంది. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలని కార్డుతో పాటు గిఫ్టులను అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు బేగ్ నాగులుమీరా, సైదా, అక్బర్, సలీం, యలమర్తి వెంకటమ్మ, చిట్టెమ్మ, సురేష్, రజిని, ప్రభాకర్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


# నీతి అయోగ్ బహిష్కరించడం.. కేసీఆర్ తెలంగాణా చెడు చేయడమే



జన్నారం, ఆగస్టు 07, ప్రజపాలన: నీతి అయోగ్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బహిష్కరించడం తెలంగాణకు చెడు చేయడమేనాని మంచిర్యాల జిల్లా బిజేపి ఎస్టి మోర్చా జిల్లా అద్యక్షుడు అజ్మీర్ బద్రీ నాయక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో విలేకరులతో ఎర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి జల్జీవన్ మిషన్ కింద తెలంగాణ రాష్ట్రానికి 3982 కోట్లు పండ్ విడుదల చేయాగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 200 కోట్లు మాత్రమే తీసుకోవడం జరిగినదన అన్నారు. మోడి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో అమలుపరిచితే నేడు రైతులకు ఎంతో న్యాయం జరిగేదన్నారు. కాలేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలో మారిందని, అదేవిధంగా మొన్నటి అకాల వర్షాలకు వరదలకు గోదావరి పరివాహక ప్రాంతం రైతులకు నాలుగు సంవత్సరాల దాకా పంటలు పండించుకునే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. ముంపు ప్రాంతం బాదితులకు నేటి వరకు వారికి నష్టపరిహారం చెల్లించిన దాఖలాలు లేవుని విమర్శించారు. వర్షాలతో వరదలతో ఇండ్ల ధ్వంసం ఆస్థి, పత్తి, వరి, ఇతర పంటలకు నష్టం జరిగిన వరద బాధితులకు ఇప్పటి వరకు సహాయం అందలేదని అన్నారు. ఎన్నికల్లో గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అసెంబ్లీ సాక్షిగా ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టి కూడా రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారని, పోడు భూముల పట్టాలు కుర్చీ వేసుకుని ఇస్తానన్న ముఖ్యమంత్రి ప్రస్తుతం గిరిజనులను అందుకోవడం లేదన్నారు. మునుగోడు లో ఎన్నికలు వస్తే కొత్త మండలాలు పది లక్షల పేన్షన్లు ఇస్తానని ప్రెస్ మీట్ కేసీఆర్ చెప్పడం జరిగిందని బిజేపి తరుపున కేసీఆర్ ప్రశ్నిస్తున్నాం. రాష్ట్రంలో ఎలక్షన్లు వస్తేనే కేసీఆర్ పేన్షన్లు అభివృద్ధి గుర్తుకొస్తాయి. రైతులకు పంట నష్టం ఇవ్వకుంటే కచ్చితంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రెస్ మీట్ హెచ్చరించించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా కార్యదర్శి కోంతం శంకరయ్య, మండల అధ్యక్షుడు గోలి చందు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బెడద గోపాల్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బోడ తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు మంద పెల్లి వీరాచారీ, పట్టణ అధ్యక్షుడు రాగుల సూర్యం, ఐటి సెల్ మండల కన్వీనర్ బూర్రగడ్డ జగన్, చింతలపల్లి అధ్యక్షుడు గూడ గంగాధర్, శక్తి కేంద్రం ఇన్చార్జులు కనకయ్య గౌడ్, బట్టల గంగాధర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బత్తిని నాగన్న, మండల బిజేపి నాయకులు గట్టు గంగమల్లు, దాసరి సత్తన్న, నందే గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల కొడంగల్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

**జిల్లా వైఎస్సార్ టిపి అధ్యక్షులు తమ్మలి బాలరాజ్**



వికారాబాద్ బ్యూరో 7 ఆగస్టు ప్రజా పాలన : గడప గడపకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని చేర్చాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా వైఎస్సార్ టిపి అధ్యక్షులు తమ్మలి బాలరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో వై.ఎస్.ఆర్.టి.పి కార్యాలయంలో వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పి సుధారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.ఆర్.టి.పి వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 13వ తేదీ వరకు పాదయాత్ర చేపట్టనున్నారని పేర్కొన్నారు. షర్మిల అక్క పాదయాత్రను విజయవంతం చేయడానికి వైఎస్సార్ అభిమానులు తండోపతండాలుగా తరలి రావాలని కోరారు. షర్మిల అక్క ఆధ్వర్యంలో వైఎస్సార్టిపి జెండా ఎగరవేయనున్నదని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడి ఒక మహిళా ముఖ్యమంత్రిగా షర్మిలను చూడాలని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. రోజురోజుకు వై.ఎస్.ఆర్.టి.పి బలోపేతం అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి తదితర పార్టీల నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు గౌరవము లభిస్తుందని భరోసా ఇచ్చారు. జిల్లాలో వైఎస్ఆర్టిపి జెండా ఎగర వేయడానికి ప్రతి కార్యకర్త నడుము బిగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్యకర్త మనోధైర్యంతో పార్టీ సిద్ధాంతాలను నియమాలను తూచా తప్పకుండా వివరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అంజలి మాన్ సింగ్ నాయక్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కే రాములు, వికారాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్ వికారాబాద్ మండల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి రవి వైఎస్సార్ టిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రాత పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జ్ సీపీ సత్యనారాయణ ఐపిఎస్



మంచిర్యాల బ్యూరో, జులై 07, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హిందీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎస్సై రాత పరీక్షా కేంద్రాన్ని రామగుండం కమిషనరేట్ ఇంచార్జ్ సీపీ సత్యనారాయణ ఐపిఎస్ ఆదివారం పరిశీలించారు. పరీక్షల నిర్వాహణ , వసతులు తదితర అంశాల కు సంబంధించిన వివరాలనుస్థానిక పోలిస్ అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎస్ఐ రాత పరీక్ష ను రామగుండం పోలిస్ కమిషనరేట్ పరిధిలో పగడ్బండిగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని 5727 మంది అభ్యర్థులు ఈ ఎస్సై పరీక్షా వ్రాస్తున్నారని అన్నారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణ పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలు చేస్తున్నారని దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని మరోసారి హెచ్చరించారు.అదేవిధంగా పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అఖిల్ మహాజన్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మోహన్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ నారాయణ, లక్షెట్టిపేట సీఐ కరీముల్లా ఖాన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పోలిసు అధికారులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణ ఏ ఐ ఎస్ ఎఫ్ కమిటీ ఎన్నిక



బెల్లం పల్లి ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణ ఏఐఎస్ఎఫ్ కన్వీనింగు కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బెల్లంపల్లి పట్టణ బాలుర ఎస్సీ వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహాలు చాలా అధ్వానంగా ఉన్నాయనీ, ఎన్నిసార్లు జిల్లా అధికారులకు మౌలిక వసతులు కల్పించాలని, చెప్పినా, ఫిర్యాదులు చేసినప్పటికీ, కూడా పట్టించుకోవడం లేదని అన్నారు, సంక్షేమ హాస్టల్స్ లో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే విద్యార్థుల అందరితో కలిసి చలో కలెక్టరేట్ కు పిలుపు ఇవ్వాల్సి వస్తుందని, ఆయన అధికారులను హెచ్చరించారు. దేశంలోనే విద్యార్థి సమస్యల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని, అలాంటి సంగం ఆగస్ట్ 12 న నిర్వహించే వార్షికోత్సవాలని జిల్లా వ్యాప్తంగా, ఘనంగా నిర్వహించాలని విద్యార్థిలోకానికి ఆయన పిలుపునిచ్చారు. పట్టణ కన్వీనింగ్ కమిటీలో బెల్లంపల్లి పట్టణ కన్వీనర్ గా మధుకర్, కో కన్వీనర్ గా సాయి, కమిటీ సభ్యులుగా భక్తు మహేష్ , అల్లూరి ప్రసాద్, నవీన్, లని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఆపదలో వున్న నిరుపేద విద్యార్థులుకు సహాయం



మధిరఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు పట్టణ అజాద్ రోడ్డు లో ప్రముఖ సామాజిక సేవకుడు లంకా సేవ ఫౌండేషన్ వ్యస్థాపక అధ్యక్షులు లంకా కొండయ్య ఆధ్వర్యంలో మానవ సేవ మాధవ సేవ గా భావించి మండల రాయపట్నం గ్రామం సాతులూరి సురేఖ ఇంటర్ పాస్ ఐ తండ్రి లేని విద్యార్ని కీ అదే విధంగా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రక్త హీనత తో బాధపడుతున్నజీనుగు కీర్తి తల్లి అనారోగ్యం తో బాధ పడుతుంది ఈ రెండు కుటుంబాల దీన పరిస్థితి కొండయ్య ఒక దాత కు వివరించగ, ఆ దాత ఐన ప్రముఖ వ్యాపారి మధిర పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు శ్రీ వేముల ఆంజనేయలు మానవతా దృక్పధం తో స్పందించి రెండు కుటుంబాలకు ఒక నెలకు సరిపడా కిరాణా సరుకులు, బియ్యం ఆదివారం లంకా కొండయ్య గృహం వద్ద ఈ కుటుంబాలకు వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ సమాజం లో దీన పరిస్థితి లో వున్నా కొన్ని కుటుంబాలకు, ధనవంతులు లేని వారికి మానవత దృక్పధం తో వితరణ చేయుటకు ముందుకు రావాలని తెలియపరుస్తూ దాత ఐన వేముల ఆంజనేయలు గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో లంకా సేవ ఫౌండేషన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మల్లారంలో ఆరోగ్యశ్రీ దినోత్సవం..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్): ఆరోగ్యశ్రీ దినోత్సవాన్ని ఆదివారం మల్లారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ ఎఫ్ నాయకులు కోట బలరాం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేయడం వలన ఈ పథకం రూపొందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి వెంకటేశ్వర్లు, ఉబ్బన బోయిన కొండ ముదిరాజ్, ఇసనేపల్లి లక్ష్మణ్, కృష్ణార్జున, పాల్గొన్నారు.


## డయాగ్నోటిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో ని హనుమాన్ బస్తీలో నూతనంగా ఏర్పాటుచేసిన వినాయక డయాగ్నో స్టిక్ కేంద్రాన్ని ఆదివారము ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సదుపాయాలను ఎక్కడికక్కడ ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి వివిధ పరీక్షలు చేయించుకోవడానికి, డయాగ్నొస్టిక్ కేంద్రాన్నీ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా నిర్వాహకులు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డయోగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు పోలు శ్రీనివాసు, ఆయన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ , స్థానిక వార్డ్ కౌన్సిలర్ పోలు వుమాదేవి, పలువురు కౌన్సిలర్లు మరియు కో ఆప్షన్ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,తెరాసా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## 20 సూత్రాల పథకం



బిఎస్. రాములు
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

ఇందిరమ్మ మద్దతు ఉంది అంటూ కొన్ని చోట్ల యేడాది పాలేరు జీతాలను, గ్రాసంను పెంచుకున్నారు. ముఖ్యమంత్రి వెంగళరావు ఇలాంటివారిని వెతికి దొరికించుకొని ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేయించారు. వేలాదిమందిని జైళ్లల్లో కుక్కారు. దాంతో విప్లవ విద్యార్థులు, యువకులు వేషాలు మార్చుకొని, ఊర్లు మారి ఎక్కడెక్కడో రహస్యంగా కాలం గడపడం మొదలుపెట్టారు. ఆ ఎమర్జెన్సీ కాలం ఎలా సాగిందో గూడ అంజయ్య 'పొలిమేర' అనే నవలలో తన అనుభవాలను చిత్రీకరించారు. అంపశయ్య నవీన్ కొన్ని నవలలు రాశారు. మేరీటేలర్ 'భారతదేశంలో నా జైలు జీవితం' అనే పుస్తకం రాసింది. సినీ నటి, సోషలిస్టు కార్యకర్త స్నేహలతారెడ్డి ఎమర్జెన్సీకి బలైన చరిత్ర సుప్రసిద్ధం. ఉద్యోగం చేస్తున్నప్పటికీ ఎమర్జెన్సీలో నన్ను అరెస్టు చేస్తారేమోనని భయం పీకుతుండేది. ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తగా ఉన్నవారిని చాలామందిని అరెస్టు చేసిన వార్తలు, పుకార్లు వినిపిస్తుండేవి. ఒకట్రెండుసార్లు పోలీసులు మారు వేషాల్లో నేను కిరాయికి ఉన్న ఇంటిముందు పండ్లు అమ్ముతూ ఒకసారి, బిక్షాటన చేస్తూ ఒకసారి, అరుసుకుంటూ తిరిగారు. పిలిస్తే ఆగకుంట, వినపడనట్టు వెళ్లిపోయేవాడు. పద్మనాభం సారు అది గమనించాడు. వాడెవడో పోలీసు అయి ఉంటాడు. ఎవరికోసమో వచ్చినట్టున్నాడు అని అన్నాడు. ఆ తర్వాత మళ్లీ ఎవరూ రాలేదు. అలాంటి సంఘటనలు ఏదీ జరగలేదు. కానీ కొంతకాలం భయం భయంగా ఉండేది. ఆనాటి ఎమర్జెన్సీ అందరిలో ఇలాంటి భయభ్రాంతులకు గురిచేసింది.

## కొత్త జీవితం

అప్పుడప్పుడే ఉద్యోగ మధ్యతరగతిగా మారుతున్న జీవితం. నేను ఒక్కడినే కాస్త ప్రభుత్వ ఉద్యోగంతో మధ్యతరగతిగా మారుతున్న క్రమం. మేనమామ పిల్లలు ఇద్దరు మేమిద్దరం అన్నదమ్ముల్లో ఒక్కడినే ఈ కాస్త ఉద్యోగం సంపాదించుకొని శ్రామికవర్గం నుండి మధ్య తరగతిగా మారుతున్న కొత్త జీవితంలోకి ప్రవేశిస్తున్న కాలం. అప్పటికి మా ఇంట్లో కరెంటు లేదు. నల్ల లేదు. ఇంట్లో గచ్చు లేదు. వాకిట్లో పేడతోటి అలుకు చల్లడం. ఇంట్లో పుట్టమన్ను పేరుతో అలుక్కోవడం. దీపం ఎక్క కందిల ముట్టించుకోవడం. గ్యాస్ సిలిండర్ లేవు. అవేంటో కూడా అప్పుడు తెలియదు. పొయ్యిల కట్టెలతో, పొట్టు పొయ్యితో వంట. వంటలో కొత్తగా వచ్చి చేరింది టిఫిన్లు చేయడం. ఒకేఒక్క పప్పుగానీ, కూరగాయ గానీ వండుకునే స్థానంలో ఒక పప్పు, చారు. లేదా ఒక పప్పు, ఒక కూరగాయ. రెండు కూరలు వంటలు చేసుకోవడం మొదలయింది. వేసవిలో శ్యామల, నేను, పాణి ఎలుగందుల నుండి జగిత్యాలకు బయలుదేరాము. ఎలుగందులనుండి కరీంనగర్ చేరి, కరీంనగర్‌లో బస్సెక్కి జగిత్యాల చేరుకున్నాము. జగిత్యాలలో పాత పెంకుటి ఇంట్లో అమ్మ, తమ్ముడు గోపాల్, చిన్న కోడలు భారత మాత్రమే ఉంటున్నారు. మేము ఇంటికి చేరడంతో ఇల్లంతా సందడి. పాణి చిరు చిరు ఆటలతో నానమ్మకు ఎంతో సంతోషం. తాత, అమ్మమ్మ, భారతతో పాటు మేనమామ ఇంట్లో కూడా అందరికి పాణి గారాబం పెరిగిపోయింది. అమ్మ మామిడికాయలు తెచ్చి అవకాయ పెట్టించింది. అమ్మ వెల్లుల్లిపాయలు పొట్టు ఒలుస్తుంటే ఆ ఘాటుకు పాణి ఏడుస్తూ అమ్మదగ్గరికి పరిగెత్తాడు. ఇదే వేసవి కాలంలో జగిత్యాల గురువారం అంగడిలో ఇంటికి యేడాదికి సరిపడా వెల్లుల్లి, ఆవాలు, పసుపుకొమ్ములు, ఎర్రమిరపకాయలు, చింతపండు, దన్యాలు వగైరా కొన్నాను. నాలుగు నెలలకు సరిపోయేటట్టు ఉల్లిగడ్డలు కూడా తీసుకున్నాము. అమ్మ కొన్ని కోళ్లను పెంచుతున్నది. అమ్మమ్మ, తాత కూడా రెండు కోళ్లను పెంచుతున్నారు. వాకిలి దాటి తూర్పు బావి దగ్గర గల ఖాళీ స్థలంలో బీడీ ఆకులు కత్తిరించిన తునికాకు పెంట పేరుకుపోయింది. అది గాలికి బాగా కొట్టుకొని వస్తున్నది. ఒకరోజు ఉదయాన్నే అది కుప్ప చేసి మంట పెట్టాను. ఇల్లు కాలిపోతదురో అంటూ మా మేనమామ పరుగున వచ్చాడు. ఎండాకాలంలో అగ్గి అంటుకుంటే గాలికి విసిరి ఇళ్లు కాలిపోతుంటాయి. నేను తుక్కును బాగా దగ్గరికి జరిపి మొత్తం కాలేదాక అక్కడే ఉన్నాను. ఆ తర్వాత బూస పోసాని వాళ్ళ బావినుండి బిందెతో నీళ్లు తెచ్చి మొత్తం చల్లార్చాను. అప్పుడు గాని మామ అక్కడనుండి కదలలేదు. తమ్ముడు గోపాల్, వడ్లకొండ వెంకటరమణ వేసవిలో కూడా వాళ్ళ ప్రైవేటు స్కూలు ఒక్కపూట నడుపుతున్నారు. ఇంట్లో అల్లరి చేస్తారని, కొందరు పంపిస్తున్నారు. సెలవుల్లో ఫీజు రాబట్టడానికి కూడా ఇది అవసరమనుకున్నారు. అమ్మతోపాటు శ్యామల, మరదలు భారత బీడీలు చేస్తున్నారు. పొద్దున స్నానాలు చేసి, బీడీ ఆకు కత్తిరించి, వంట చేసి, పాణికి తినిపించి, నిద్రపుచ్చి తిరిగి బీడీల పనికి కూర్చుండేవారు. రాత్రిదాకా కందిల్ వెలుగులో బీడీలు చేస్తుండేవారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## సిపిఎం పార్టీలో అంకితభావంతో పనిచేసిన నాయకుడు లావూరి బిక్షం

### మృతదేహానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



బోనకల్, ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ తూర్పు తండా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లావూరి బిక్షం (78) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి 8 గంటల సమయంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. బిక్షం మృతదేహానికి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు, గ్రామ సిపిఎం నాయకులు సందర్శించి పార్టీ జండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ బిక్షం తూర్పు తండా కుల నాయకుడిగా పనిచేసి సిపిఎం పార్టీలో మచ్చలేని నాయకుడిగా చురుకైన పాత్ర పోషించి గ్రామంలో అనేక విషయాల్లో, వివిధ సందర్భాల్లో సేవలు చేసి, సిపిఎం పార్టీలో అంకిత భావంతో పనిచేసిన కార్యకర్త లావూరి బిక్షం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లావూరీ వెంకటేశ్వర్లు, రావినూతల గ్రామ సహకార సంఘం సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు కొంగర గోపి, అజ్మీర బాబులు, యుటిఎఫ్ మండల కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, సిపిఎం నాయకులు భూక్యా కృష్ణ, గిరిజన సంఘం మండల అధ్యక్షులు భూక్యా శ్రీను, గిరిజన సంఘం మండల కార్యదర్శి అజ్మీరా గోపి, రావినూతల గ్రామ ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు, అఫ్జల్, ఎరగాని నాగరాజు, ఎరగాని నాగేశ్వరరావు, కొమ్మినేని పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జడ్పీ ఛైర్మన్



బోనకల్, ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదివారం పర్యటించి పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ముందుగా జానకిపురం ఏఎన్నార్ గార్డెన్స్ లో జరుగుతున్నటువంటి చావా వెంకటేశ్వరరావు మనవళ్ళ పంచ కట్టు వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు దేవుడి మొక్కుల కార్యక్రమానికి హాజరై వారిని అభినందించారు. అదేవిధంగా గోవిందపురం ఎల్ గ్రామంలో జరుగుతున్నటువంటి వార్తాపత్రిక సీనియర్ జర్నలిస్ట్ తమ్మారపు వెంకటేశ్వర్లు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, బోనకల్ గ్రామ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు కరివేద సుధాకర్, టిఆర్ఎస్ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బోనకల్ గ్రామ రైతుబంధు కన్వీనర్ మోర్ల నరసింహారావు, బోనకల్ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ, టిఆర్ఎస్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, పారా ప్రసాద్ సంబంధిత గ్రామాల వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ దేవాలయం విగ్రహ,యంత్ర ప్రతిష్ఠ మహోత్సవం



ఇబ్రహీంపట్నం ఆగష్టు తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం సాయిరాం నగర్ కాలనీ , బస్ డిపో ప్రక్కన గల వెంచర్ లో నూతనంగా నిర్మించిన బంగారు మైసమ్మ దేవాలయం నందు యంత్ర ప్రతిష్ట మహోత్సవం తదితర కార్యక్రమాలు జరుగునని శ్రీ సాయి వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్ జైన్ శ్రీరామ్ రెడ్డి తెలిపారు. శుభకృత్ నామ సంవత్సర దక్షిణాయణ వర్షఋతువు శ్రావణ శుద్ధ ఏకదశి సోమవారము మొదలు శ్రావణ శుద్ధ చతుర్దశి గురువారము వరకు అనగా తేది . 08-08-2022 నుండి తేది . 11-08-2022 వరకు జరిగే కార్యక్రమ వివరములు. తేది. 08 తేదీ సోమవారము మొదటి రోజున గణపతి పూజతో ప్రారంభమై 9వతేదీ మంగళవారము గణపతి పూజ , పుణ్యాహవాచనం,రక్షాబంధనం, పంచగవ్యము, అంకురారోపణము, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశము, ధ్వజా రోహణము, యోగినీ, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోబద్రమండలము, ఆవాహిత దేవతా పూజలు సాయంత్రం గం ఎ 6.00 లకు జలాధీవాసము , ప్రదోషపూజలు , నైవేద్యము , హారతి , మంత్రపుష్పము , తీర్థ ప్రసాద వితరణ. 10వ తేదీ బుధవారము రోజున ఉద ఆవాహిత దేవతా పూజలు , యోగినీ, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోబద్రమండల దేవతా హోమములు, శ్రీసూక్త పురుష సూక్త, దుర్గాసూక్త, మన్యసూక్త, రుద్ర హోమము జరుగును సాయంత్రం 5.00 గం "లకు ప్రతిష్టాంగ హోమములు, అధివాస హోమములు 7.00గం" లకు ధాన్యాదివాసము, ఫలాధివాసము , పుష్పాదివాసము , శయ్యాధివాసము పూజలు , రాజోపచారములు , ప్రదోషపూజలు, నైవేద్యము, హారతి , మంత్రపుష్పము , తీర్థ ప్రసాద వితరణ. 11వ తేదీ గురువారము రోజున ఆవాహిత దేవతా పూజలు, ఘర్తన్యాసము, మూలమంత్ర హోమములు, సూక్త హోమములు ఉదయం గం" 10-15 ని?లకు యంత్ర ప్రతిష్ఠ , విగ్రహ ప్రతిష్ఠ , సింహ ప్రతిష్ఠ , బలి ప్రదానము శిఖర కుంభాభిషేకము , ఆలయ ప్రోక్షణ, నైవేద్యము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ, మార్జనము , మహదాశీర్వచనము కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈకార్యక్రమములో పాల్గొని తీర్థ ప్రసాదములు , అన్నప్రసాదం స్వీకరించి శ్రీ బంగారు మైసమ్మ దీవెనలు పొందగలరని కళ్లెం జీవన్ రెడ్డి, జైన్ శ్రీరామ్ రెడ్డి నందికొండ రవీందర్ రెడ్డి కోరడం జరిగింది.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జెండా పండుగ వేడుకలు

### ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి- సర్పంచ్ సైదా నాయక్



బోనకల్, ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని స్థానిక గిరిజన తండాలో సేవాలాల్ జెండా పండుగను జెండా కమిటీ,సేవాలాల్ మహారాజ్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామ దేవత, బంజారుల ఆరాధ్య తల్లి అయిన శ్రీ మేరమ్మ యాడిని కొలుస్తూ గిరిజన సంప్రదాయ పద్ధతులలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవలాల్ మహారాజ్ ను ధూప దీప నైవేద్య కార్యక్రమాలతో పూజా కార్యక్రమాలను తండావాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జెండా పండుగ గిరిజనుల ఐక్యతకు చిహ్నమని, గిరిజన సాంప్రదాయాల స్ఫూర్తిని కొనసాగిస్తూ భావితరాలకు గిరిజన ఆచారాలను సాంప్రదాయాలను విలువలను అందజేయడమే ఈ పండుగ యొక్క ముఖ్య లక్ష్యమని, ఈ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రైతులు, వ్యాపారస్తులు కులవృత్తి వ్యాపారస్తులు కార్మికులు, కర్షకులు మిగతా రంగాలవారు వారి వారి రంగాలలో అభ్యున్నతి సాధించాలని మేరమ్మ యాడికి పూజలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన కుల పెద్దలు,గ్రామ సర్పంచ్ భూక్య సైదా నాయక్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, ప్రముఖ ఎన్నారై బిజెపి యువనేత బీపీ నాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు భూక్య బాలకృష్ణ,భానోత్ శ్రీను, ఠాగూర్, చందు, కుమార్ సింగ్, కుల ప్రముఖులు భూక్య కృష్ణ, బాదావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



మధిర మధిర ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు స్నేహితుల దినోత్సవ సందర్భంగా కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు తో పలగాని వెంచర్ లో అధ్యక్షులు ఇరుకుళ్ళ బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సభ్యులందరూ పరస్పరం ఫ్రెండ్ షిప్ డే బాడ్జెలు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకుని కేక్ తినుపించుకున్నారు. స్నేహితుల దినోత్సవం, స్నేహం ప్రాముఖ్యత తదితర విషయాలపై సభ్యులమధ్య చిన్న వక్తృత్వ పోటీ నిర్వహించారు. వాకర్స్ సభ్యులు, న్యాయవాది దురిశాల జగన్మోహనరావు, హీరోహొండా సుధాకర్ రెడ్డి, ఆర్.టి.సి.వెంకన్న ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు. తల్లి తండ్రులు, తోబుట్టువుల ఎన్నిక భగవంతుడు నిర్ణయిస్తే, స్నేహితుడ్ని ఎన్నుకునే అవకాశం మనకే వుంటుందని, మంచి స్నేహితుడిని సంపాదించుకుని ప్రశాంతమైన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సభ్యులు ప్రసంగించారు. న్యాయవాది దురిశాల జగన్మోహనరావు పుట్టినరోజు వేడుక కూడా జరిపారు. సభ్యులందరు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వాకర్స్ క్లబ్ సభ్యుడు నేరెళ్ళ శ్రీనివాసరావు కుమారుడు భరత్ సాయి ఇటీవల జరిగిన 10 వ తరగతి పరీక్షలో 10/10 మార్కులు సాధించిన సందర్భంగా, ఇదేరోజు పుట్టినరోజు కూడా జరుపుకున్నందున సభ్యులందరూ భరత్ సాయి కి అభినందనలు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ కార్యక్రమం




మధిర రూరల్ ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుమధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణ నందు స్నేహితుల దినోత్సవ రోజు సందర్భంగా మిత్రులకు సేవా సమితి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మిత్రులు ఒకరినొకరు స్నేహితుల బంధానికి తోరణాలు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ముఖ్యులు జిల్లా ఆర్య వైశ్య నాయకులు సోదరుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్నేహితానికి నేను ఎంతో విలువ ఇస్తానని మిత్రులు ఎటువంటి అవసరం ఉన్న నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని స్నేహితుల వాటి సంబంధాల గురించి వివరించారు ఈ వేడుకలో మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు రంగా హనుమంతరావు గార్లు ఒకరినొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి అభినందనలు తెలుపుతూ మా సేవా సమితి ద్వారా మిత్రులు కలిసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ మరెన్నో భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు, ప్రజా పాలన ప్రింట్ మీడియా విలేకరి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్, యర్రా లక్ష్మణ్, వందనపు శ్రీనివాసరావు, కోమటి సుధాకర్, బసవరాజు వాసుదేవరావు, దూపుకుంట్ల లక్ష్మీనారాయణ, చలువాది నరసింహారావు ఐరన్ అద్దేపల్లి బాపరాజు, దొడ్డా వెంకటనారాయణ, షేక్ ఖాదర్ రిటైర్డ్ ఆర్టీసీ డిపో, ఎస్కే సైదా తదితరులు పాల్గొన్నారు

## నేటి ప్రజావాణి రద్దు: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 07 ఆగస్టు ప్రజాపాలన :సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిఖిల ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేసినారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను జిల్లాలో ఈరోజు నుండి 15 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నందున ఈనెల 8న ప్రజా సమస్యల పరిష్కారం కొసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేసినారు. అధికారులు అందరు వజ్రోత్సవ కార్యక్రమాలలో బ్యజీగా ఉన్నందున ప్రజావాణి నిర్వహించడం లేదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముందస్తుగా తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## దంపతులను ఆశీర్వదించిన జైల్ సూపర్ డెంట్ దేవ్లానాయక్..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్): ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిధిలోని పాల్వంచలో ఆదివారం సురేష్, మీనాక్షి వివాహం ఎంతో వైభోవపేతంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా నల్గొండ జైలు సూపర్ డెంట్ దేవ్లానాయక్, సుగుణ దంపతులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖ సంతోషాలతో, పిల్లాపాపలతో హాయిగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ సైదులు నాయక్, రామ్మూర్తి నాయక్, పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'గ్రే మ్యాన్' సీక్వెల్ లో ధనుష్..

# ఈసారి తేడా రాదుగా!




కోలీవుడ్ హీరో ధనుష హాలీవుడ్ ఎంట్రీ పై సర్వత్రా విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ది గ్రే మ్యాన్ తో హాలీవుడ్ లో లాంచ్ అయిన దనుష్ కేవలం ఐదు నిమిషాల పాత్రతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇండియాలో అంతటి పెద్ద స్టార్ ఇంగ్లీష్ లో ఐదు నిమిషాల ఫైట్ సీన్ లో కనిపించే సరికి అభిమానులు తట్టుకోలేకపోయారు.ఇలాంటి రోల్ ఎందుకు చేసావ్? అంటూ ధనుష్ ని సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి పాత్రలు చేయడం నటుడిగా తన స్థాయిని తగ్గించుకున్నట్లే అవుతుందని విమర్శలు గుప్పించారు. కానీ ధనుష్ వేటికి సమాధానం చెప్పలేదు. వృత్తిలో భాగంగా ఎలాంటి పాత్ర అయినా చేయాల్సిందే అన్న నిబంధనతో ముందుకు సాగిపోయాడు.తాజాగా గ్రే మ్యాన్ సీక్వెల్ లోనూ ధనుష్ నటిస్తున్నట్లు ట్విటర్ ఖాతా ద్వారా అధికారికంగా వెల్లడించాడు. ఇటీవలే రూసో బ్రదర్స్ గ్రే మ్యాన్ యూనివర్స్ ఈజ్ ఎక్స్ పాండింగ్ తెరకెక్కించనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో సీక్వెల్ లో ధనుష్ ఉంటాడా?ఉండడా? అని తమిళ అభిమానుల నుంచి వ్యక్తమైన విమ్మరల నేపథ్యంలో సందేహాలు తెరపైకి వచ్చాయి.అయితే ధనుష్ ఒక్క ట్వీట్ తో అన్నింటికి బధులిచ్చేసాడు. యథావిధిగా సిరీస్ లో కొనసాగుతున్నట్లు చెప్పుకొచ్చాడు. దానికి సంబంధించి ధనుష్ నేరుగా ఆడియోనే రిలీజ్ చేసాడు. ది గ్రే మ్యాన్ సీక్వెల్ గా లోన్ వోల్ప్ సిద్దమవుతోంది. ఆదరించడానికి మీరు సిద్దమేనా? అంటూ ఓ ట్వీట్ జత చేసారు. ఈ విషయాన్ని రూసో బ్రదర్స్ కూడా ధృవీకరించారు.ధనుష్ ట్వీట్..రూసో బ్రదర్స్ కాన్పిడెన్స్ నేపథ్యంలో ధనుష్ అభిమానుల్లో ఆనందోత్సవం కనిపిస్తుంది. ఈ సీక్వెల్ లో మాత్రం దనుష్ పాత్ర ఎక్కువగా ఉంటుందని ఆశిస్తున్నారు. సీక్వెల్ లో ధనుష్ పాత్రకి పెద్ద పీట వేయడంతోనే గ్రే మ్యాన్ లో ఐదు నిమిషాల పాత్రకి ఒకే చెప్పినట్లు నిర్ధారించుకుంటున్నారు. మరి అభిమానుల అంచనాలు నిజమవ్వాలని ఆశిద్దాం. అయితే ఈ సీక్వెల్ లో ధనుష్ కొనసాగింపుసగా నెగిటివ్ రోల్ పోషిస్తాడా? లేక పాత్రలో రూసో బ్రదర్స్ ఏవైనా మార్పులు తీసుకొస్తున్నారా? అన్నది వేచి చూడాలి. ఇప్పటికే స్క్రిప్ట్ సిద్దమైంది. ఈ సీక్వెల్ కోసం నెట్ ఫ్లిక్స్ భారీ బడ్జెట్ కేటాయిస్తుంది. ది గ్రే మ్యాన్ భారీ విజయం సాధించిన నేపథ్యంలో సీక్వెల్ ని మరింత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ప్రేక్షకుల్లోనూ ఎగ్జైట్ మెంట్ కనిపిస్తుంది.

## విజయ్ దేవరకొండ అంటే ఎందుకు ఇష్టమో వెల్లడించిన జాన్వీ కపూర్!



విజయ్ దేవరకొండ తన కెరీర్‌లో చాలా త్వరగా పెద్ద స్టార్ గా మారిపోయారు. సామాన్యులే కాదు, కొంతమంది సినీ ప్రముఖుల్లో కూడా నటుడికి విపరీతమైన అభిమానులు ఉన్నారు. ఈ విషయాన్ని గతంలో పలువురు వ్యక్తం చేశారు. విజయ్ ఎందుకు అంత పాపులర్ అని పదే పదే రుజువు చేస్తున్నాడు. ఇప్పుడు ఈ జాబితాలో జాన్వీ కపూర్ చేరిపోయింది.తాజాగా ఒక ఇంటర్వ్యూలో, గుడ్ లక్ జెర్రీ నటి విజయ్‌తో కలిసి నటించాలనే కోరికను వెల్లడించింది. మరియు అతను టాలెంటెడ్ నటుడని చెప్పింది. భారీ స్టార్ మరియు గొప్ప వ్యక్తి కాకుండా, అతను అలాంటి సినిమా యాక్టర్ అని జాన్వీ అభిప్రాయపడింది. లైగర్‌తో, విజయ్ భారీ సక్సెస్ ను అందుకొనే అవకాశం ఉంది. అంతేకాక, దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది అని చెప్పాలి.

# మహేష్ లేకుండానే ఒక్కడు సీక్వెల్..?





మహేష్ బాబు సినిమా కెరీర్ కు మంచి మాస్ ఫాలోయింగ్ పెంచిన సినిమాలలో ఒక్కడు సినిమా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. గుణశేఖర్ దర్శకత్వంలో 2003లో వచ్చిన ఈ చిత్రం ఎలాంటి విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రముఖ నిర్మాత ఎమ్మెస్ రాజు ఈ చిత్రాన్ని నిర్మించిన విధానం కూడా ఈ సినిమాకు మేజర్ ప్లస్ పాయింట్. చాలా పవర్ఫుల్ కాంబినేషన్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అప్పట్లో సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది.అంతేకాకుండా డైరెక్టర్ గుణశేఖర్ ను కూడా అప్పట్లో మంచి స్టార్ డైరెక్టర్ గా మార్చేసింది. ఇక మహేష్ బాబు వెనక్కి తిరిగి చూసుకోకుండా చాలా ధైర్యంగా మరికొన్ని మాస్ సినిమాలను చేయడానికి కూడా ఈ సినిమా ఎంతగానో ఉపయోగపడింది. అయితే అలాంటి సినిమా మళ్లీ మహేష్ బాబు కెరీర్ లో రాలేదు. ఇక ఈ సినిమాకు సీక్వెల్ తీసే ఆలోచనలో ఉన్నట్లు గతంలో నిర్మాత ఎంఎస్ రాజు సోషల్ మీడియాలో క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో అప్పుడే అభిమానులు కూడా ఎంతో హ్యాపీగా ఫీలయ్యారు.కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మహేష్ బాబు ఆ నిర్మాతతో ఒక్కడు లాంటి సినిమాను చేస్తాడా అనేది అందరిలో కలిగే సందేహం. ఇక ప్రస్తుతం వినిపిస్తున్న మరొక టాక్ ప్రకారమైతే నిర్మాత ఎమ్మెస్ రాజు ఒక్కడు సినిమాకు సీక్వెల్ గా మరొక చిత్రాన్ని తప్పకుండా నిర్మించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. అయితే సేమ్ క్యాస్ట్ తో కాకుండా ఇతర నటీ నటులతో టెక్నీషియన్స్ తో ఒక్కడు 2 సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.ఇప్పటివరకు ఈ విషయంలో అధికారికంగా ఎలాంటి క్లారిటీ రాలేదు కానీ నిర్మాత ఎమ్మెస్ రాజు మాత్రం ఆ సినిమాతో మళ్లీ చాలా బలంగా నిలదొక్కుకోవాలని అనుకుంటున్నా రు. అంతే కాకుండా ఆ ప్రాజెక్టును పాన్ ఇండియా లెవెల్ లోనే తెరపైకి తీసుకు రావాలని కూడా అనుకుంటున్నారట. మరి ఆ ప్రణాళికలు ఎంతవరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

# మా నాన్న నుంచి నేర్చుకున్నది అదే: దుల్కర్



దుల్కర్ సల్మాన్ .. మలయాళ స్టార్ హీరో. అక్కడ తిరుగులేని కథానాయకుడైన మమ్ముట్టికి వారసుడు. పదేళ్లలో ఆయన 35 సినిమాలను పూర్తి చేయడం విశేషం. తాజాగా వచ్చిన 'సీతా రామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు ఆయన మరింత చేరువయ్యాడు. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ .. "నేను స్టార్ హీరో వారసుడిగా ఇండస్ట్రీకి వచ్చిన మాట నిజమే. కానీ వారసుడిని కాబట్టి ఇంతదూరం రాలేదు. ఎలాంటి నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చిన హీరోల కంటే ఎక్కువ గానే కష్టపడ్డాను. నాన్న పేరు నిలబెట్టాలనే ఒక ఆలోచన మరింత కష్టపడేలా చేసింది. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఇప్పటిలా కారవాన్ వసతులు లేవు. అవుట్ డోర్ కి వెళ్లినప్పుడు నాలుగు లుంగీలు నాలుగు వైపులా తెరల మాదిరిగా పట్టుకుంటే అదే ఒక రూమ్ అనుకోవాలి .. డ్రెస్ ఛేంజ్ చేసుకోవాలి. కానీ ఇప్పుడు కారవాన్ లలో కూడా అద్భుతమైన టెక్నాలజీ ఆశ్చర్యపరుస్తోంది. మా నాన్నకి యాక్షన్ హీరోగా ఇమేజ్ ఉంది .. నాకు లవర్ బాయ్ గా ముద్రపడింది. మా నాన్న రూట్ లో కాకుండా వేరే రూట్ లో వెళ్లడం వలన నాకంటూ ఒక సొంత గుర్తింపు వచ్చింది. అప్పట్లో నాన్న వరుస సినిమాలు చేసేవారు .. షూటింగు గ్యాపులో మాత్రమే కునుకు తీసేవారు. కానీ ఇప్పుడు అలా వరుస సినిమాలు చేసే పరిస్థితి లేదు.ఎవరైనా సరే .. 'ఇలా చేయడం నీ వల్ల కాదు' .. అంటే ఆ పని పూర్తిచేసేవరకూ నాన్న నిద్రపోయేవారు కాదు. ఆయన నుంచి నేను నేర్చుకున్నది కూడా అదే. ఆ పద్ధతి వల్లనే ఇక్కడి వరకూ వచ్చానని నేను అనుకుంటున్నాను. నాన్నకీ .. మోహన్ లాల్ అంకుల్ కి మధ్య గట్టి పోటీ ఉందని చాలామంది అనుకుంటారు. కానీ నిజానికి వాళ్లిద్దరూ మంచి స్నేహితులు. ఏదైనా సినిమాలో నేను బాగా చేసినప్పుడు మోహన్ లాల్ అంకుల్ చాలా గర్వంగా అందరితో చెబుతుంటారు. అంకుల్ పిల్లలంతా నన్ను 'పెద్దన్నయ్య'గానే భావిస్తారు. వృత్తిని .. వ్యక్తిగత జీవితాన్ని వేరు చేసి చూసే పరిస్థితులు తక్కువగా ఉంటాయి. ఒక్కోసారి ఇంటి విషయాలు సెట్ వరకూ .. షూటింగులోని సీన్స్ ప్రభావం ఇంటివరకూ వస్తుంటాయి. ఒకప్పుడు ఒక భాషలోని ఒక ఆర్టిస్ట్ ఇతర భాషల వారికి తెలియాలంటే చాలా సమయం పట్టేది. కానీ ఇప్పుడు ఓటీటీల కారణంగా ఇతర భాషలకి సంబంధించిన సినిమాలు అందరికీ అందుబాటులో ఉంటున్నాయి. ఆర్టిస్టులకి చాలా తక్కువ సమయంలో ఎక్కువ పేరు వస్తోంది. ప్రస్తుతం నా కెరియర్ సంతృప్తికరంగానే ఉంది .. కానీ సాధించవలసింది చాలానే ఉంది" అంటూ చెప్పుకొచ్చాడు.

# సారథి స్టూడియోస్ లో బాగా కావాల్సినవాడు!



కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన చిత్రం నేను మీకు బాగా కావాల్సినవాడిని. శ్రీధర్ గాదె దర్శకత్వం వహిస్తున్నారు.ఈ సినిమా ఫ్యామిలీ యాక్షన్ డ్రామా కథాంశంతో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. పోస్టర్ లో కిరణ్ అబ్బవం మాస్ లుక్ లో కనిపించాడు. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్య నిర్మిస్తున్నారు. మణిశర్మ సంగీతం సమకూరుస్తుండగా.. రాజ్ కె నల్లి సినిమాటోగ్రఫీ అందిస్తోంది. ప్రవీణ్ పూడి ఎడిటింగ్ వర్క్ అందిస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతోంది. నిర్మాతలు రిలీజ్ తేదీని సైతం లాక్ చేసిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 9 డెడ్ లైన్ ప్రకారం సినిమాని రిలీజ్ చేయాల్సి ఉంది. అయితే ఇటీవల టాలీవుడ్ లో షూటింగులు నిలిపివేయడంతో పలు చిత్రాలు షూటింగులు నిలిచిపోయాయి. బంద్ తో సంబంధం లేకుండా నేను మీకు బాగా కావాల్సినవాడిని చిత్రీకరణ సారథి స్టూడియోస్ లో పూర్తి చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే రిలీజ్ తేదీ ఫిక్స్ చేసుకుని విడుదల సన్నాహకాల్లో ఉన్నవారికి నిర్మాతల మండలి - నిర్మాతల గిల్డ్ నుంచి కొంత వెసులుబాటు ఉందని భావించాల్సి ఉంటుంది.కిరణ్ అబ్బవరం రాజావారు రాణిగారు చిత్రంతో టాలీవుడ్ లోకి ప్రవేశించారు. ఎస్ఆర్ కళ్యాణ మండపం చిత్రంతో పాపుల1ర్ అయ్యారు. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీ అయిన సంగతి తెలిసిందే. వినరో భాగ్యము విష్ణు కథ- మీటర్- రూల్స్ రాంజన్ లాంటి చిత్రాల్లో నటిస్తున్నాడు. మీటర్ ఫస్ట్ లుక్ కి చక్కని స్పందన వచ్చింది.

# 'రాకెట్రి' సినిమాకి దక్కిన అరుదైన గౌరవం!



ఈ మధ్య కాలంలో చాలా బయోపిక్ లు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అలాంటి బయోపిక్ లలో 'రాకెట్రి' అగ్రస్థానంలో నిలిచింది. స్పూర్తిని నింపడం .. ఆదర్శ మార్గంలో అడుగులు వేయించడమే బయోపిక్ ల ప్రధానమైన ఉద్దేశంగా ఉంటూ ఉంటుంది. అలాంటి ఉద్దేశంతో రూపొందిన 'రాకెట్రి' ప్రత్యేకమైన స్థానంలో నిలిచింది. భారత అంతరిక్ష శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవిత చరిత్రగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమాకి రచయితగా .. దర్శక నిర్మాతగా మాధవన్ పనిచేయడం విశేషం. ఈ సినిమాలో నంబి నారాయణన్ పాత్రను పోషించింది ఆయనే. ఇది మాధవన్ చేసిన సాహసంగా .. ప్రయోగంగా చెప్పుకోవాలి. ఆయన కెరియర్లో గర్వంగా చెప్పుకునే సినిమా అని ఒప్పుకోవాలి. జీవితమే ఒక పోరాటం అనే మాటను తరచూ వాడుతూ ఉంటాము. నంబి నారాయణన్ జీవితచరిత్రను తెలుసుకుంటే నిజమైన పోరాటం అనేది ఎలా ఉంటుందనే అర్థమవుతుంది. నిజం .. నిస్వార్థం .. న్యాయమే చివరికి గెలుస్తాయనే ఒక విషయం స్పష్టమవుతుంది. నంబి నారాయణన్ ఆశయం .. అంతరిక్ష శాస్త్రవేత్తగా ఆయన ఎలా ఎదిగారు అనేది 'రాకెట్రి' సినిమాలో చూపించారు.ఇక ఆ తరువాత భారత స్పేస్ రీసెర్చ్ సంస్థ నుంచి ఒక సమాచారాన్ని లీక్ చేశారనే అభియోగం ఆయనపై మోపబడింది. ఆ సమయంలో తన చుట్టూ అసలు ఏం జరుగతుందనేది ఆయనకే అర్థం కాలేదు. ఆ నింద నిజం కాదని నిరూపించుకుని ఆయన ఎలా బయటికి వచ్చారనేదే తెరపై అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ ఏడాది జూలై లో విడుదలైన ఈ సినిమా సంచలనం విజయాన్ని సాధించింది. అన్ని ప్రాంతాల్లో .. భాషల్లో కూడా ఈ సినిమాకి మంచి రివ్యూలు వచ్చాయి. బెస్ట్ బయోపిక్ గా ఈ సినిమా నిలిచింది.అలాంటి ఈ సినిమాను రీసెంట్ గా పార్లమెంట్ లో ప్రదర్శించారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు ఇతర రాజకీయ ప్రముఖులు ఈ సినిమాను వీక్షించారు. వాళ్లంతా కూడా నంబి నారాయణ్ ను .. ఆయన పాత్రను పోషించిన మాధవన్ ఆహ్వానించి వాళ్లతో కలిసి ఈ సినిమాను వీక్షించడం విశేషం. సినిమాను వీక్షించిన అనంతరం వాళ్లిద్దరినీ అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. ఇది ఈ సినిమాకి దక్కిన గౌరవంగా భావించవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన పిక్స్ ను మాధవన్ షేర్ చేయగా సోషల్ మీడియాలో అవి వైరల్ అవుతున్నాయి.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989